www.quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 167 | శుక్రవారం, మార్చి 08 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## బిఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో

# అభివృద్ధి వెనక్కి




- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కోరుతూనే ఉంటా
- రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు సీఎం శంకుస్థాపన
- ఉత్తర తెలంగాణ ముఖచిత్రం మారుతుందని వెల్లడి

**హైదరాబాద్,క్విక్ టుడే :** పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకుందని అన్నారు. దీంతో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందని మండిపడ్డారు. గురువారం నాడు సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే తక్షణమే తాము అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 4లో...

## ఎమ్మెల్సీల నియామకం

# చెల్లదు

- ఎమ్మెల్సీలను నియమించే అధికారం కేబినెట్‌దే
- అభ్యంతరాలు ఉంటే తిప్పి పంపాలే తప్ప కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల నియామకం చెల్లదు
- గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టిన హైకోర్టు



**హైదరాబాద్,క్విక్ టుడే :** ఎమ్మెల్సీల నియామకాలపై తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. భారాస ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ మంత్రిమండలి తీర్మానం చేసింది. దాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు.

మిగతా 4లో...

## సవాల్ విసిరితే..

# దేనికైనా సిద్ధమే

- చైనాను గట్టిగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** భారత్– చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో చైనాకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ ఇప్పటి వరకు ఏ దేశంపై దాడి చేయలేదని తెలిపిన కేంద్ర మంత్రి.. ఏ ప్రాంతాన్ని కూడా ఆక్రమించుకోలేదని పేర్కొన్నారు. అదే ఒకవేళ ఏ దేశమైన భారత్‌కు సవాల్ విసిరితే.. తాము ధీటైన సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చైనా సరిహద్దులో కొంతకాలంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో రక్షణమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మేరకు ఓ జాతీయ మీడియా నిర్వహించిన 'ఢిఫెన్స్ సమ్మిట్'లో గురువారం

మిగతా 4లో...

## చదువుమీద పెట్టేది

# ఖర్చు కాదు.. పెట్టుబడి



- అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి
- దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇండ్లు
- ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా చర్యలు
- ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవం

**హైదరాబాద్,క్విక్ టుడే :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారన్నారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని ఆయన వ్యాఖ్యానించారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో రెసిడెన్షియల్

మిగతా 4లో...



లిక్కర్ కేసు పెద్దదేమీ

# కాదు

- దాన్ని మా లీగల్ టీమ్ చూసుకుంటుంది
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధీమా

**హైదరాబాద్,క్విక్ టుడే :** లిక్కర్ కేసు పెద్ద కేసు కాదని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. కేసును టీవీ సీరియల్ కేసు లెక్క లాగుతున్నారు.. నాకు ఆమె అన్నారు. ఆదర్శ్ కుంభకోణం ఏమైందని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. సీతక్కకు

మిగతా 4లో...

## 15నుంచి ఒంటిపూట

# బడులు

- 18 నుంచి టెన్త్ పరీక్షలు
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వ విద్యాశాఖ



**హైదరాబాద్,క్విక్ టుడే :** వేసవి తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వ హించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠ శాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు అంటే విద్యా సంవత్సరం

మిగతా 4లో...




## మానవ బాంబులు

# నీ పక్కనే ఉన్నాయ్

- వారే నిన్ను ఖతం చేస్తారు జాగ్రత్త
- రేవంత్ వ్యాఖ్యలు నీచంగా ఉన్నాయి
- కాళేశ్వరం రిపేర్ చేయకుండా డ్రామాలు
- కరీంనగర్ బిఆర్ఎస్ సభలో కేటిఆర్ విమర్శలు

**కరీంనగర్,క్విక్ టుడే :** మానవ బాంబులు ఎక్కడో లేరు.. రేవంత్ రెడ్డి పక్కనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఖమ్మం, నల్లగొండ మానవ బాంబులే రేవంత్‌ను ఖతం చేస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నిన్న గాక మొన్న మోదీ తెలంగాణకు వచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మరోచోట పర్యటించి, ఒకట్రెండు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. ఆ సందర్భంగా రేవంత్ మాట్లాడిన మాటలు, నిన్న కూడా పాలమూరులో మాట్లాడిన మాటలు వినే ఉంటారు. మూడు నెలలుగా ఆయన మాటలు గమనిస్తూనే ఉన్నారు. ఆవేశంతో ఊగిపోతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండి ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.నేను జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా. పిచ్చిపచ్చిగా మాట్లాడితే.. గొంతు కోస్తా.. కడుపు చింపుతా.. మీ పేగులు మెడల వేసుకొని తిరుగుతా.. మా ప్రభుత్వాన్ని ఏమన్న జేస్తే మానవ బాంబులైతాం అని రేవంత్ అంటున్నారు. ఆయన మాటలు వింటుంటే చాలా విచిత్రంగా అనిపిస్తుంది. జేబుల్లో కత్తెర్లు పెట్టుకుని.. జేబు దొంగలు తిరుగుతరు. కానీ ఆయన జేబుల కత్తెర్లు పెట్టుకుని తిరగడం ఏంటో అర్థం కావడం లేదు. అలాంటోడు మన ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు. గతంలోనూ

మిగతా 4లో...

## బీజేపీ గుండాల మండల అధ్యక్షుడిగా రావుల మల్లేష్ నియామకం



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ రావుల మల్లేష్ ను జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, బూర నరసయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, గుండాల మండల బీజేపీ నాయకులకు , కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, రానున్న ఎంపీ ఎన్నికల్లో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం తన వంతు కృషిగా పనిచేస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు పనిచేస్తానని వారు అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు, గతంలో రావుల మల్లేష్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా పలు పదవులలో పనిచేశారు.

### సెల్ టవర్ ను అడ్డుకున్న స్థానికులు

# ఫోన్ లు లాక్కున్న పోలీసులు

**- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మున్సిపల్ అధికారులు**

**- పట్టించుకోని అధికారులు, కొత్త కమిషనరైన చొరవ తీసుకోవాలి**

**- దేవేంద్ర నగర్ ఫేస్ 2లోని స్థానికుల ఆవేదన..**

**-ఇంటియజమానికి పోలీసులు సహకరిస్తున్నారంటున్న స్థానికులు**



**మేడిపల్లి-** మా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్న సంఘటన మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 2లో గతంలో సెల్ టవర్ నిర్మాణం జరుగుతుండగా స్థానికులు అడ్డుకోవడంతో విరమించుకుని, తిరిగి గురువారం మళ్ళీ నిర్మాణం చేపట్టగా స్థానికులు అడ్డుకున్నారని తెలిసి సంఘటన స్థలానికి చేరుకున్న మేడిపల్లి పోలీసులు. సెల్ టవర్ నిర్మాణం అడ్డుకుని వీడియో తీస్తున్న మహిళ దగ్గర నుండి సెల్ ఫోన్ లు లాక్కొని పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫైన్ కట్టి తీసుకు వెళ్ళమని దురుసుగా ప్రవర్తించి, తీసిన వీడియోలను డిలీట్ చేసి బెదిరించారని స్థానిక ప్రజలు వాపోయారు. కాలనీలో సెల్ టవర్ వలన ప్రజలకు ఇబ్బంది జరుగుతుందని గతంలో కమిషనర్ కి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందని, అయినా కూడా మూడు నెలల తర్వాత మళ్లీ సెల్ టవర్ నిర్మాణం చేయడానికి నిర్మాణదారులు రాగ వారిని కాలనీవాసులు అడ్డుకోవడం జరిగిందని, మా ప్రాణాలంటే అధికారులకు లెక్క లేదా అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే కార్పొరేషన్ అధికారులు, నూతన కమిషనర్ స్పందించి జనావాసలలో సెల్ టవర్ నిర్మాణాన్ని తొలగించాలని స్థానికులు అధికారులను కోరితున్నారు.

లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చెపడతామని స్థానికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బైరుగొండ మల్లేష్,భూపాల్, కాలనీ మహిళలు సుకన్య, రమ్య, సంగీత, అనిత, లావణ్య, జయంతిలక్ష్మమ్మ, లావణ్య, లత, పద్మ తదితరులు హాజరయ్యారు.

## మహేశ్వరం పీఎస్‌ను సందర్శించిన రాచకొండ సీపీ





**హైదరాబాద్, క్విక్ టుడే :** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ ఈ రోజు మహేశ్వరం జోన్ పరిధిలోని మహేశ్వరం పోలీస్ స్టేషన్ సందర్శించారు. అదే విధంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం శివాలయంలో దర్శనం చేసుకుని, శివరాత్రి ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు సిబ్బందితో మాట్లాడి మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సునీత రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష



**మేడ్చల్ :** మేడ్చల్ రెవెన్యూ అధికార పరిధి గల రెవెన్యూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలపై జరిగిన సమావేశంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా ఓటర్ నమోదు అధికారుల తో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ హరిప్రియ, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి అదనపు కలెక్టర్ సమావేశమయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల క్రమబద్దీకరణకు ప్రతిపాదనల పై పార్టీ ప్రతినిధుల అభ్యంతరం లేదని తెలిపారు.

అవసరమైన చోట అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి, పోలీస్ స్టేషన్ పరిధిలలో పోలింగ్ కేంద్రాల పేర్ల లో మార్పులు, గ్రామీణ బూతు స్థాయిలో ఒక పోలింగ్ కేంద్రానికి 1500 మంది, అర్బన్ స్థాయిలో 1600 మంది మాత్రమే ఓటర్లు ఉండాలని, అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే సమీపంలోనే ఇంకొక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు వంటి అంశాల ఆమోదం నిమిత్తం చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ కు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి వై ఎస్ గౌడ్ మండల ప్రసిడెంట్, శంకర్, నవీన్ రెడ్డి, బిజెపి పార్టీ నుండి యాదగిరి మండల ప్రసిడెంట్,అంబెద్కర్ జిల్లా ప్రెసిడెంట్, టి డి పి పార్టీ నుండి యాది రెడ్డి, కొండా జాంగా రెడ్డి, ఈ ఆర్ ఓ లు కూకట్ పల్లి రమేష్, మల్కాజ్గిరి రాజు , కుత్బుల్లాపూర్ నర్సింహా, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
9885119830
7013672656
8106654775
Chowdariguda, Venkat Sai Nagar, Phase 1

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## పోలీస్ శాఖలో మహిళా ఉద్యోగుల పనితీరు

# ప్రశంసనీయం

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎస్పీ కార్యాలయంలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎస్పి జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్పి మాట్లాడుతూ ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా అధికారులు, సిబ్బంది తమ కుటుంబాన్ని, పిల్లలను చూసుకుంటూ తమ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించడం ప్రశంసనీయమని అన్నారు. ఉద్యోగాలు చేసే మహిళలు తమ పిల్లల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవడంలో కచ్చితమైన అవగాహన, ప్రణాళిక కలిగియుంటారని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే మగవారితో సమానంగా మహిళా అధికారులు కూడా నిరంతరం ధైర్యంగా ప్రజలకు సేవ చేయడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా సిబ్బంది, అధికారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఇటీవల గచ్చిబౌలిలో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ రత్న కుమారిని ప్రత్యేకంగా సన్మానించారు. తరువాత ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా అధికారులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఎస్పీ సమక్షంలో కేకును కట్ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ అధికారులు సిబ్బంది తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, షీ టీం ఇంచార్జి ఆరెఎస్సై రమాదేవి, ఎస్బి ఇన్‌స్పెక్టర్ నాగరాజు, త్రి టౌన్ ఇన్‌స్పెక్టర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల

# వేతనాలు చెల్లించండి

### యూనియన్ జిల్లా నేత జయప్రకాశ్

**జోగుళాంబ గద్వాల్, క్విక్ టుడే :**
తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ స్కీమ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల 4నాలుగు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జోగుళాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ తెలిపారు. గత నాలుగు నెలలుగా జీతాలు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని అప్పులు చేసుకొని విధులకు హాజరవుతున్నారు అని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో తెలంగాణ రాష్ట్రం లో 17384మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. గత నాలుగు నెలలుగా జీతాలు లేక పేద,మధ్యతరగతి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయకపోవడం వల్లనే వీరి జీతాలు ఆగిపోయాయని ఆయన తెలిపారు. నేషనల్ హెల్త్ స్కీమ్ క్రింద కాంట్రాక్టు, పద్ధతిన మెడికల్ ఆఫీసర్స్ 685, ఏ ఎన్ ఎమ్ లు 1182, డి ఇ ఓ లు 637, నర్స్ ప్రాక్టీస్ నర్ మిడ్ వైవ్స్ 322, ఆయుష్ ఫార్మసిస్ట్ 268, సెకండ్ ఏ ఎన్ ఎమ్ లు 4000, ఆయుష్ సపోర్ట్ స్టాఫ్ 325, స్టాఫ్ నర్సెస్ 2708, అడ్మినిస్ట్రేటర్ స్టాఫ్ 394, ఫైనాన్స్ 94, సపోర్ట్ స్టాఫ్ 1418, పారా మెడికల్ 749, లాబ్ టెక్నీషియన్ 585, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ 315,ఎమ్ ఎల్ హెచ్ పి ఆండ్ సి హెచ్ ఓ 2953, స్పెషలిస్ట్ 300, ఫార్మసీ స్ట్ 111వివిధ విభాగాలలో 17384మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహులు స్పందించి పెండింగ్ ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ

# దర్శనం చేసుకున్న మేయర్ వెంకట్ రెడ్డి

### పీర్జాదిగూడలో బ్రహ్మకుమారీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు





**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో "మహా శివరాత్రి" పురస్కరించుకొని బ్రహ్మకుమారీ వారి ఆధ్వర్యంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం నందు ద్వాదశ జ్యోతిర్లింగ దర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్తికం.. పరమశివుడికి ప్రీతికరమైన మాసం.. ఆ సమయంలో ఏడేడు జన్మల్లో చేసిన పాపాలన్నీ హరించుకుపోతాయన్న నమ్మకంతో పవిత్ర శైవక్షేత్రాలైన ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైనా భక్తులు దర్శించుకోవాలనుకుంటారని అన్నారు. ఇటువంటి తరుణంలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రధాన శైవక్షేత్రాలలోని శివలింగాలను ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. భక్తులు వాటిని సందర్శించి పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ లో ఉద్యోగ నియామకాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, కిక్ టుడే :** ఈ.ఎం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థలో అవుట్ సోర్సింగ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగం చేసేందుకు అర్హులైన ఆసక్తిగల అభ్యర్థుల ద్వారా దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్స్ సెట్ ను వెంట తీసుకొని ఇంటర్వ్యూ కి హాజరు కావాలని కోరారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కి కావలసిన అర్హతలుబీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ నర్సింగ్, జి.ఎన్.ఎం, ఏ ఎన్ ఎం, బీఎస్సీ ఎం.ఎల్.టీ, బి పార్మసీ సర్టిఫికెట్స్ కలిగి ఉండాలని కోరారు. ప్రతిరోజు ఇంటర్వ్యూలు జరుగు సమయం:
ఉదయం 10 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు భద్రాచలం ఏరియా హాస్పిటల్ 108 ఆఫీసులో నిర్వహించబడతాయని తెలిపారు. ఇతర ఏ సమాచారం కోసమైనా సంప్రదించవలసి వస్తే. 9121003246 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్‌పీని విమర్శించే స్థాయి

# మంత్రి కొండా సురేఖకు లేదు

**తెలంగాణ ఉద్యమ సమయంలో మానుకోటలో కాల్పులు జరిపిన చరిత్ర మరిచావా?**
**ఆర్ఎస్‌పీకి మంత్రి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**బీఎస్‌పీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అంబేడ్కర్**




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్‌టుడే :**

బీఎస్పీ చీఫ్ ఆర్.ఎ.స్. ప్రవీణ్ కుమార్ పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయనను విమర్శించే స్థాయి మంత్రికి లేదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఇటికాల అంబేడ్కర్ అన్నారు. గురువారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయం లో నిర్వహించిన అత్యవసర మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండా సురేఖ తెలంగాణ ద్రోహి అని తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలపైన మానుకోట లో రాళ్ల దాడి చేసి కాల్పులు జరిపిన చరిత్ర కొండా దంపతులదని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అహంకార పూరితంగా మాట్లాడాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ రౌడీల పార్టీ, గుండాల పార్టీ అని పేర్కొనడం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక రౌడీల అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్నారని అభ్యంతరకర పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎవరు రౌడీ నో ఎవరు ప్రజల మనిషినో తెలంగాణ సమాజనికి తెలుసనీ అన్నారు.మంత్రి అహంకారపూరిత వ్యాఖ్యలతో బహుజన వర్గాల్లో తీవ్రమైన భావోద్వేగం రగిలిందని ఈ వ్యాఖ్యల్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బహుజన నాయకుడు మచ్చలేని మనిషి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటి గొప్ప నాయకుని పై అవాకులు చవాకులు మాట్లాడే ముందు తన గతం గుర్తు తెచ్చుకోవాలన్నారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చుట్టూ చేసిన ప్రదక్షిణలు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఇంటిముందు పడిగాపులు కాసిన రోజులు మంత్రి కొండా సురేఖ మరిచిపోయారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా బహుజన మేధావులం అని చెప్పుకుంటున్న మాజీ కలెక్టర్ ఆకునూరి మురళి, ధర్మసమాజ్ పార్టీ అధినేత విషారాధన్ మహారాజ్ ఇరువురు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై తమ అక్కసును వెళ్ళగక్కుతున్నారని అన్నారు. ఎన్నో సందర్భాల్లో మీడియా ముఖంగా కలిసి పనిచేద్దామని ఆర్ఎస్పీ పిలుపునిస్తే దానిని మరిచి ఎవరికి నచ్చిన దారిలో వారు అంటకాగి నేడు ఆర్ఎస్పీని విమర్శించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు వస్తున్న ఆదరణను తట్టుకోలేక ఈర్ష భావంతో ఆకునూరి మురళి, విశారదన్ మహారాజ్ లు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఆర్ఎస్పీ ఒక్కరు కాదని కోట్ల మంది బహుజనల ఆరాధ్య నాయకుడని ఆర్ఎస్పీ గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు.

## మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# జాతీయ మహిళా దినోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** కొత్తగూడెం నియోజకవర్గంలోని చుంచుపల్లి మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షురాలు అనిత అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్న ఆశ వర్కర్లు మహిళలు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ... మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా పైకి ఎదగాలని కోరారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని మనల్ని మనం తక్కువ చేసుకోకుండా ప్రతి మహిళ కూడా తనలో ఉన్న ప్రతిభను గుర్తించాలని అన్నారు. మనం ఎదుగుదాం ఎదగనిద్దాం అనే నినాదంతో మహిళలు సాటి మహిళకు ధైర్యం చెప్పి చైతన్య పరచాలని అన్నారు. అలాగే తప్పకుండా మహిళా సాధికారత దిశగా మనం అడుగులు ఇస్తూ ముందుకు వెళ్లాలని కోరుతూ ఈ సంవత్సరం ఎదుగుదాం ఎదగనిద్దాము అనే నినాదంతో ముందుకు పోదాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బోడ, దివ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుకళ్యాణి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, సుశీల, వెంకటలక్ష్మి, యశోద, సరోజ, ఆదిలక్ష్మి, తిరుమల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు కోర్టులో అంతర్జాతీయ

# మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలు ఒంటరి వాళ్ళ కాదు. భయపడాల్సిన అవసరం లేదు. జడ్జి ఎం వెంకటేశ్వర్లు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్‌టుడే :** మణుగూరు పట్టణంలోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మణుగూరు కోర్టు జడ్జి ఎం.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు ఒంటరి వాళ్ళు కాదు, మహిళల రక్షణ కోసం చట్టం, న్యాయస్థానాలు ఉన్నాయని అందుకోసం ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మహిళలలు ధైర్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ మహిళలు ఈర్ష్యాద్వేషాలు వదిలి అభివృద్ధి సాధించాలన్నారు. యువతులు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి. నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు ప్రత్యేక లాయర్లు ఎప్పుడు ఉంటారని, పిల్లల్ని సన్మార్గంలో పెట్టడంలో తల్లి పాత్ర కీలకంగా ఉండాలని కోరారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మన దేశంలో మహిళలకు అందరికీ ఓటు హక్కు ఉంది. కానీ కొన్ని ఇతర దేశాల్లో ఇప్పటికి మహిళలకు ఓటు హక్కు లేకపోవడం దురదృష్టకరమని, అందుకే మహిళలు రాజకీయంగా ఎదగాలి అని కోరారు. ఈ వేడుకల్లో బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళ, పురుషుల న్యాయవాదులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

### బిఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో అభివృద్ధి వెనక్కి

సహకరించడంతో కేంద్రం కూడా తమకు సహకరించిందని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి పనిని చేశారా? అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలని అన్నారు. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగానని.. రాజకీయాల కోసం కాదని చెప్పారు. ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే అని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. ఈ ఎలివేటేడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని అన్నారు. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలని.. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ పోరాటం ఫలించిందని మాజీమంత్రి కేటీఆర్ అంటున్నారు... ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగ్యంగా పోస్టులు పెట్టుడు తప్పితే ఆయన చేసిందేమి లేదని ధ్వజమెత్తారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకుం టున్నారని విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అభివృద్ధి కోసం భవిష్యత్ లోనూ కేంద్రం సహకారాన్ని కోరుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## ఎమ్మెల్సీల నియామకం చెల్లదు

గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. భారాస నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అనంతరం రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి గవర్నర్ వద్దకు పంపింది. రాష్ట్ర మంత్రిమండలి సిఫార్సును అనుసరించి వారి పేర్లను తమిళిసై ఆమోదించారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం కూడా లభించడంతో వారి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే దీన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై నిర్ణయం వెలువడే వరకూ ఈ నియామకాలు ఆపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్లు, రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ కార్యాలయం తరఫున న్యాయవాదులు సుదీర్ఘ వాదనల వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం పునఃసమీక్షించుకోవాలని సూచించింది. గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా.. తిరిగి పంపించాల్సిందని కోర్టు అభిప్రాయపడింది.

## సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో చోటు చేసుకున్న మార్పులను, అభివృద్ధి వంటి అంశాలపై సైతం చర్చించారు. భూమి, గగనతలం, సముద్రం నుంచి ఎవరైనా భారత్‌పై దాడికి దిగితే తమ బలగాలు ధీటుగా బదులిస్తాయని హెచ్చరించారు.తాము ఏ దేశంపైనా దాడి చేయలేదని.. ఎవరి భూభాగాన్ని అంగుళం కూడా ఆక్రమించలేదన్నారు.

## 15నుంచి ఒంటిపూట బడులు

ముగిసే వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటి పూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నడపాలని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టి పంపించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. పది పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ మూడోవారం వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మధ్యా హ్నం 12.30 గంటలకు అందజేస్తారు. ఈ స్కూళ్లలో ముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. ఆ తర్వాత తరగతులు కొనసాగించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత..యథావిధిగా ఉదయంపూట తరగతులు నిర్వహించనున్నారని రాష్ట్ర విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది.

## చదువుమీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి

స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు విడి విడిగా ఉండేవని, దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చెరిపేయాలనుకుంటున్నామని, పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ లో శంకుస్థాపన చేసామన్నారు.అంతేకాకుండా..'చదువుమీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి.. చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చాయి. లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును ఆమోదించింది జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమారి. తెలంగాణ రాష్ట్రమంతా మీరా కుమారిని ఎప్పుడూ గుర్తుచేసుకుంటుంది.

## లిక్కర్ కేసు పెద్దదేమీ కాదు

డిప్యూటీ సీఎం పదవి ఇస్తామని హామీ ఇచ్చారని, మహిళ అయిన ఆమెకు డిప్యూటీ సీఎం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. అనుభవరాహిత్యం, అవగాహన లోపంతో సీఎం రేవంత్ పాలన ఉందని, అలాంటి ముఖ్యమంత్రి ఉండడం మన ఖర్మ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థతతో రాష్ట్రంలో కృత్రిమ కరువు వచ్చిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్లను ఎత్తిపోయలేదని విమర్శించారు. సీఎం రేవంత్ డీఎన్ఏలోనే మోదీతో స్నేహం ఉందని చెప్పారు. ఆయన బీజేపీలో చేరే అవకాశం ఉందన్నారు. గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు చనిపోతుంటే ముఖ్యమంత్రి పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్ భాష ఎలా ఉంది.. ఆయనపై కేసులు పెట్టాలన్నారు.

## మానవ బాంబులు నీ పక్కనే ఉన్నాయ్

సెక్రటేరియట్‌లో మాట్లాడుతూ.. ఇక్కడ లంకె బిందెలు ఉన్నాయనుకొని వచ్చాను అని రేవంత్ అన్నారు. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు. ఈ లంకె బిందెల కథ, జేబుల కత్తెర్ల కథ అర్థం కావడం లేదు. నీ పక్కనే నల్లగొండ బాంబు, ఖమ్మం మానవ బాంబులు ఉన్నాయి. వాళ్లే నిన్ను ఖతం చేస్తారు. మేం ఏం చేయం. నీవు ఐదేండ్లు ఉండాలి.. నీవు ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలకు కూడా తెలియాలి ఎవరు గాడిదనో.. ఎవరు గుర్రమో.. రేవంత్ పాలన చూసిన తర్వాతనే మన నాయకుడు కేసీఆర్ గొప్పతనం, ఆ విలువ ఏందో తెలుస్తది. బీపీ పెంచుకుని ఆగమాగం కాకు.. బీపీ గోలి వేసుకుని హాయిగా కూర్చో అని రేవంత్‌కు సూచించారు. నీకు ప్రమాదం కాంగ్రెస్ నాయకులతోనే. హామీలు అమలు చేయకపోతే వెంబడపడుతాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఇకపోతే నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాలం మంచిగా కాలేదు.. కరువు వస్తున్నది.. అందరం కలిసి ఎదుర్కొందాం అంటున్నాడు. ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణలోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులు, రైతుల దుస్థితి పట్ల కేసీఆర్‌కు పూర్తిస్థాయి అవగాహన ఉంది. కాబట్టే రైతులకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేశారు. ఎండుతున్న పంటలకు ఆ నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుండే. ఈ సన్నాసి రేవంత్ రెడ్డికి మేడిగడ్డ, కాళేశ్వరం, మల్లన్నసాగర్ అంటే ఎంటో తెల్వదు. చెరువులు నింపుడు తెల్వదు. రైతుల పంటలు కాపాడుడు అంతకంటే తెల్వదు.

# అంబానీ బాష్‌కు గర్ల్‌ఫ్రెండ్‌తో హాజరైన బిల్‌గేట్స్..
# మరోసారి తెరపైకి ప్రేమ వ్యవహారం

**న్యూఢిల్లీ:** అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్‌అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల ప్రీ వెడ్డి ంగ్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గుజరాత్‌లోని జామ్‌నగర్ వేదికగా మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలు ఆదివారంతో ముగిశాయి. ఈ వేడుకల్లో బాలీవుడ్, హాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. క్రీడా, పారిశ్రామిక రంగానికి చెందిన ప్రముఖులు కూడా తరలి వచ్చారు.ఇక ఈ వేడుకల్లో మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ బిల్‌గేట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన తన గర్ల్‌ఫ్రెండ్ పౌలా హర్డ్‌తో కలిసి హాజరై సందడి చేశారు. మూడు రోజులపాటు ఈ వేడుకల్లో జంటగా మెరిశారు. వేడుకలకు సంబంధించిన ఫొటోలను కూడా బిల్‌గేట్స్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. దీంతో పౌలా హర్డ్‌తో బిల్‌గేట్స్ ప్రేమ, రెండో పెళ్లి వ్యవహారం మరో సారి తెరపైకి వచ్చింది.బిల్ గేట్స్ ప్రేమలో పడ్డట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. పౌలా హర్డ్‌గత కొంతకాలంగా రిలేషన్‌లో



ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. గతేడాది జనవరిలో ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ సందర్భంగా వీరిద్దరూ కలిసే కనిపించారు. ఇద్దరూ పక్కపక్కనే కూర్చొని మ్యాచ్‌ను వీక్షించారు కూడా. దీంతో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత కూడా చాలా సందర్భాల్లో వీరిద్దరూ జంటగా దర్శనమిచ్చారు. బిల్ గేట్స్-పౌలా రొమాంటిక్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారని.. వారిది విడదీయలేని బంధం అని వారిద్దరికీ అత్యంత సన్నిహితుడైన ఓ వ్యక్తి తెలిపారు. దీంతో వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారన్న ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, ఈ వార్తలపై ఈ జంట ఇప్పటి వరకూ బహిరంగంగా స్పందించలేదు. ఈ క్రమంలో అంబానీ బాష్‌లో ఇద్దరూ జంటగా కనిపించడంతో మరోసారి వీరి రిలేషన్‌షిప్ హాట్‌టాపిక్ అవుతోంది.ఎవరీ పౌలా హ ర్డ్..టెక్ దిగ్గజం ఒరాకిల్ మాజీ సీఈవో మార్క్ హర్డ్ భార్యనే ఈ పౌలా హర్డ్. క్యాన్సర్‌తో చాలాకాలం పోరాడిన మార్క్ 2019లో మరణించారు. పౌలా హర్డ్ టెక్ ఎగ్జిక్యూటివ్‌గా కూ డా పని చేశారు. ప్రస్తుతం ఆమె ఈవెంట్ ప్లానర్‌గా పని చేస్తు న్నట్లు తెలుస్తోంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆమె చాలా చురుకుగా ఉంటున్నారట.దాదాపు మూడు దశాబ్దాల వివాహ బంధానికి స్వస్తి పలుకుతూ 2021లో విడాకులు తీసుకున్నారు బిల్ గేట్స్-మెలిందా దంపతులు. ఈ ఇద్దరూ 1994లో పెళ్లి చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ఏమైందో ఏమోకానీ పెళ్లైన 27 ఏళ్ల తరువాత విడిపోయారు. టాక్స్ ఎగ్గొట్టడం కోసమే విడాకులు వచ్చాయి.

# ఆర్ఎంపీ వైద్యునికి
# రూ.50వేల ఆర్థిక సాయం చేసిన డాక్టర్ క్రిష్ణ కిషోర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, కిక్ టుడే :**
మణుగూరు మండలానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు సత్యనారాయణ కు ఖమ్మం అపెక్స్ హాస్పిటల్ యూరాలజిస్ట్ జనరల్ సర్జన్ డాక్టర్ కృష్ణ కిషోర్ ఖమ్మం లోని తన హాస్పిటల్ ఛాంబర్ లో రూ.50వేల ఆర్థిక సహకారాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గత 40 సంవత్సరాలుగా వైద్య వృత్తినే పరమావధిగా భావించి గ్రామీణ ప్రాంతాల్లో విశిష్ట సేవలు అదించిన సత్యనారాయణ తన ఆరోగ్యం బాగోలేక, ఇంట్లో ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో అపెక్స్ హాస్పిటల్ డాక్టర్ కృష్ణ కిషోర్ ఆర్థిక సహకారం అందించారని ఆనందం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా, అపెక్స్ డాక్టర్ కృష్ణ కిషోర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గతంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మణుగూరు పట్టణంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కృష్ణ కిషోర్ ఆర్ఎంపీ వైద్యులు కే సత్యనారాయణ పరిస్థితి తెలుసుకొని తన వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తానని మాట ఇచ్చి, అనతి కాలంలోనే తిరిగి ఆర్ఎంపి వైద్యునికి రూ.50వేల ఆర్థిక ఆర్థిక సహకారం అందించినందుకు గ్రామీణ వైద్యుల సహాయక సంఘం రాష్ట్ర నాయకులు పాలాది మహేష్, మణుగూరు మండల అధ్యక్షులు తోకల వెంకటేశ్వరరావు, తుంగల రవి కృతజ్ఞతలు తెలిపారు.



# బెంగళూరులో వాటర్ ట్యాంకర్ల నిలువు దోపిడీ..!
# అల్లాడిపోతున్న ప్రజలు

**బెంగళూర్ :** కర్ణాటక రాజధాని బెంగళూరు తాగునీటి సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకుంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో బోర్‌వెల్స్ ఎండిపోవడంతో తీవ్రమైన నీటి సంక్షోభం నెలకొంది. మార్చిలోనే నీటి కష్టాలు మొదలవడంతో నగర వాసులు అల్లాడిపోతున్నారు. కనీస అవసరమైన నీటి కోసం స్థానికులు వాటర్ ట్యాంకర్లపై ఆధార పడుతున్నారు. దీంతో ఇదే అదునుగా కొందరు సొమ్ము చేసుకుంటూ నిలువు దోపిడీకి పాల్ప డుతున్నారు. అనేక ప్రైవేటు వాటర్ ట్యాంకర్లు నీటి పంపిణీ కోసం నివాసితుల నుంచి విపరీ తంగా ఛార్జ్ చేస్తున్నారు. గతంలో రూ.600 ఉన్న నీటి ట్యాంకర్ ధరను అమాంతం రూ.2వేలకు పెంచేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రూ.3వేలు కూడా వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ వాటర్ ట్యాంకర్స్ దోపిడితో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు.ఈ నేపథ్యంలోనే ట్యాంకర్ల దోపిడీకి చెక్‌పెట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ట్యాంకర్లకు కచ్చితమైన ధరను నిర్ణయించింది. బెంగళూరు నగరానికి నీటిని సరఫరా చేసేందుకు దాదాపు 200 ప్రైవేటు ట్యాంకర్లను కాంట్రాక్ట్ ప్రాతిపదికను నియమించింది. బీఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (బెంగళూర్ నీటి సరఫరా, సీవరేజ్ బోర్డ్) విజ్ఞప్తి మేరకు బెంగళూరు నగర జిల్లా కలెక్టర్ ట్యాంకర్ రేట్లను ప్రామాణికం చేశారు.ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ ఆపరేటర్లు రవాణా చేసే నీటి పరిణామం, ప్రయాణించిన దూరం ఆధారంగా ధరలను నిర్ణయించారు. కొత్త నిబంధనల ప్రకారం.. 5 కిలో మీటర్ల పరిధి దూరానికి 6 వేల లీటర్ల నీటి ట్యాంకర్ ధర రూ.600గా నిర్ణయించారు.




అదేవిధంగా 8 వేల లీటర్ల ట్యాంకర్‌కు రూ.700, 12,000 లీటర్ల ట్యాంకర్ ధర రూ.1,000గా నిర్ణయించారు. 5 కిలోమీటర్ల మించి ప్రయాణిస్తే దూరానికి అనుగుణంగా రేట్లు వస్తాయి.

# మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు..
## తమ ముందు విచారణకు హాజరుకవాలంటూ ఆదేశం



మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. మార్చి 16న తమ ముందు హాజరుకావాలని కేజ్రీ వాల్‌ను కోర్టు

**న్యూఢిల్లీ:** ఆదేశించింది.ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబం ధిం చిన మనీలాండరింగ్ కేసు కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు పలుమార్లు సమన్లు జారీ చేసిన విషయం తెలి సిందే. గత నాలుగు నెలల్లో సుమారు ఎనిమిదిసార్లు ఈడీ అధి కారులు ఆప్ సుప్రిమోకు సమన్లు పంపారు. మద్యం కేసులో తమ ఎదుట విచారణకు హాజరుకావాలని కోరారు. అయితే, ఈడీ సమన్లు కేజ్రీ పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే ఈడీ బుధవారం కోర్టును ఆశ్రయించింది. సమన్లు జారీ చేసినా ఆయన విచారణకు హాజరుకావడం లేదని తెలిపింది. ఈ అంశంపై గురువారం విచారణ జరిపిన న్యాయస్థానం కేజ్రీవాల్‌కు సమన్లు పంపింది.ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో విచారణకు కేజ్రీవాల్ ఇప్పటికే అంగీకరించిన విషయం తెలిసిందే. మార్చి 12 తర్వాత కొత్త తేదిని ఇవ్వాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరుకానున్నట్లు తెలిపారు. మద్యం పాలసీ కేసులో గతేడాది నవంబర్ 2 నుంచి ఇప్పటి వరకు ఈడీ ఎనిమిదిసార్లు సమన్లు జారీ చేసింది. ఢిల్లీ ప్రభుత్వం 2021-22 ఎక్సైజ్ పాలసీ కింద లైసెన్స్‌ల జారీలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణ లున్నాయి. ఎల్‌జీ వీకే సక్సేనా మద్యం పాలసీని రద్దు చేసి.. సీబీఐ విచారణకు సిఫారసు చేసింది. ఇందులో ఈడీ మనీలాండరింగ్ ఆరోపణలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నది.

# శిరస్సుపై నెలవంక.. మెడలో పాము.. చేతిలో త్రిశూలం..
# మహాశివుడి రూపం వెనుక ఉన్న కథలివే..!

**హైదరాబాద్ :** ఆ నామమే కాదు ఆ రూపమూ అపురూపమే. ఆ వేషంలో ఎంతో వైరుధ్యం. అంతలోనే వైవిధ్యం. పరమశివుడి ఆయుధాలు, ఆభరణాలన్నీ వేటికవే విభిన్నం. ప్రతి అంశంలో ఓ సందేశం. మరెంతో పరమార్థం. అందుకే శివ రూపమే కాదు ఆ భావమూ అపురూపమే. సాకారుడైనా, నిరాకారుడైనా అంతా ఆ స్వామి చిద్విలాసమే.పరమేశ్వరుడు పరమ దయాళువు. ప్రకృతిలోని ప్రతి అణువూ ఆయన స్వరూపమే. ఆయనకు అధీనమే. కానీ, ఆ స్వామి దేనికీ కట్టుబడలేదు. కనీసం కట్టుబట్టలు కూడా విలాసవంతమైనవి స్వీకరించడు. విభూది ధరిస్తాడు. గజచర్మం చుట్టుకుంటాడు. విష సర్పాలు ఆయనకు హారాలు. సగం మిగిలిన నెలవంక ఆయన తలపైన అలంకారం. ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలతో దూకే గంగను నెత్తిన పెట్టుకున్నాడు. వయసుడిగిన వృషభం.. వాహనం. మెడలో కపాలమాల. చేతిలో త్రిశూలం.ఏమిటీ చిత్రవిచిత్రమైన ఆహార్యం. ఇంతకన్నా సొగసైన వస్తువులేవీ స్వామికి దొరకలేదా అంటే సమస్తమైన విశ్వమే ఆయన కనుసన్నల్లో నడుస్తుంది. ఇక ఆయనకు కానిదేది. లోతుగా ఆలోచిస్తే అసలు తత్వం బోధపడుతుంది. పైపైకి మామూలు కండ్లతో చూస్తే శివయ్య లీల ఓ పిచ్చి జంగమదేవర తీరు. అదే కండ్లు మూసుకుని మనసు తెరచి చూస్తే అనంతమైన శివ వైభవం సాక్షాత్కరిస్తుంది. ఆ స్వామి ఆకారం, ఆహార్యం అన్నిటా అంతులేని ఆధ్యాత్మిక భావనలు వెల్లివిరుస్తాయి.జ్ఞానానికి స్థానం త్రిశూలంపరమశివుణ్ని చూడగానే ఆయన చేతిలో త్రిశూలం తళుక్కుమని మెరుస్తూ కనిపిస్తుంది. ఎంతోమంది రాక్షసులను అంతం చేసి, భక్తుల ప్రాణాలు కాపాడిన మహాశక్తిమంతమైన ఆయుధం అది. శివయ్య చేతికది అలంకారం. త్రిశూలం అంటే మూడు కొనలు కలిగినదని అర్థం. సాధారణ ఆయుధానికి ఉండే కొనలు కావవి. ఆ మూడు కొనలు సత్త్వ, రజో, తమో గుణాలకు ప్రతీకలు. ఆ మూడు కొనలు పిడి దగ్గర కలుసుకుంటాయి. త్రిగుణాల ఏకత్వానికిది సంకేతం. యోగపరంగా చూస్తే త్రిశూలంలోని మూడుకొనలు మానవ శరీరంలోని ఇడ, పింగళ, సుషుమ్న నాడులకు సంకేతాలు.ఈ మూడు నాడులు శిరస్సులో ఉండే జ్ఞానకేంద్రం దగ్గర కలుస్తాయి. ఇదే త్రివేణీ సంగమం. మూడుకొనలు మూడు నాడులకు సంకేతాలైతే జ్ఞానకేంద్రం శూలహస్తాన్ని సూచిస్తుంది. వాటి ఏకత్వాన్ని, త్రిగుణ సంగమాన్ని ప్రకటిస్తుంది. త్రిగుణాల ఏకత్వాన్ని ప్రకటించే చోటును పట్టుకున్న శివుడు 'నేనీ త్రిగుణాలకు అతీతుడను' అనే సత్యాన్ని ప్రకటిస్తాడు. అంతేకాదు.. భూత, భవిష్యత్, వర్తమానాలనే త్రికాలాలకు, జాగృత్, స్వప్న, సుషుప్తులనే త్రిస్థితులకు తానే అధిదేవతను అనే సత్యాన్ని కూడా త్రిశూలం ద్వారా పరమశివుడు తెలియజేస్తాడు. ఆధి దైవిక, ఆధి భౌతిక, ఆధి ఆత్మిక (ఆధ్యాత్మిక) తాపాలను త్రిశూలం పోగొడుతుంది.మరొక అర్థంలో త్రిశూలంలోని మూడు కొనలూ కోరిక, చర్య, జ్ఞానం అనే మూడు శక్తులను సూచిస్తాయి. ఇవే ఇచ్ఛ, జ్ఞాన, క్రియాశక్తులు. త్రిశూలానికి సంబం ధించి ఆసక్తికరమైన పురాణగాథలూ ఎన్నో ఉన్నాయి. ఒకానొక సందర్భంలో శివుడు కాశీ పట్టణాన్ని తన త్రిశూలంతో ఎత్తి పట్టుకుంటాడట. మొత్తం ప్రపంచం నాశనమైనా, ప్రళయం వచ్చినా కాశీకి ఎటువంటి ఆపదా కలగదని వరమిచ్చాడని పురాణాల ద్వారా తెలుస్తున్నది. అంతేకాదు అంధకాసురుడిని సంహరించే సమయంలోనూ త్రిశూలానిదే ప్రధాన పాత్ర. శివుడు రాక్షసుడిని సంహరించకుండా త్రిశూలానికి గుచ్చి ఉంచాడు. త్రిశూలానికి వేలాడుతున్న అంధకుడికి జ్ఞానోదయమైంది. శివుడు ఆ అసురుణ్ని క్షమించి తన ప్రమథగణాల్లో చేర్చుకున్నాడు.హస్తసాముద్రికంలోనూ త్రిశూలానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. అరచేతిలో త్రిశూలం గుర్తు ఉన్న వ్యక్తులు పరమేశ్వరుడి అనుగ్రహం పొందుతారని ఆ శాస్త్రం చెబుతున్నది. శుక్ర స్థానంలో త్రిశూలం గుర్తున్న వ్యక్తులు సానుకూల దృక్పథంతో ఉంటారు. అంగారక స్థానంలో ఉన్న వ్యక్తులు విజయాలు సాధిస్తారు. చంద్ర స్థానంలో త్రిశూలం గుర్తున్న వ్యక్తులు శక్తిమంతమైన ఊహలు, సృజనాత్మక ఆలోచనలు కలిగి ఉంటారు. ఇలా మరెన్నో ఫలితాలను హస్త సాముద్రిక శాస్త్రం చెబుతుంది.త్రిలోచనాయ.. నమశ్శివాయపరమేశ్వరుణ్ని చూడగానే అందరినీ ఆకర్షించేది ఆయన మూడో నేత్రం. నుదుటి భాగంలో నేత్రాన్ని ఉంచుకున్న కారణంగా శివయ్య త్రినేత్రుడయ్యాడు. సాధారణ భాషలో మూడోకన్ను అంటారు. ఈ త్రినేత్రం సాధారణ కన్నులా కనిపిస్తున్నప్పటికీ.. ఇది చూసేందుకు ఉపయోగించేది కాదు. ఇది జ్ఞాన నేత్రం. సకల ద్వంద్వాలకు అతీతమైన స్థితిని ఈ నేత్రం ప్రకటిస్తుంది. ఇది ఆజ్ఞాచక్రానికి స్థానం.శివుడు మూడోకన్ను తెరిస్తే అంతా భస్మమే అంటారు. పార్వతీ కల్యాణం విషయంలో మన్మథుడు చేసిన పనికి కోపించిన శివుడు మూడోకన్ను తెరుస్తాడు. క్షణంలో బూడిద కుప్పగా మారిపోతాడు మన్మథుడు. ఇంతటి శక్తి మూడోనేత్రానికి ఉంది. ఇక్కడ కాలిపోయింది మన్మథుడనే వ్యక్తి కాదు అరిషడ్వర్గంలో ఒకటైన కామం. ఎప్పుడైతే మనలోని అజ్ఞానం దహనమవుతుందో అప్పుడు మిగిలేది జ్ఞానమే. అటువంటి జ్ఞాననేత్రాలకు మాత్రమే పరమేశ్వరుడి దర్శనం పొందే యోగ్యత కలుగుతుంది.శివుడి సిగ మీద నెలవంక వెన్నెల వెలుగులీనుతూ కనిపిస్తుంది. అలా అర్ధ చంద్రుడిని ధరించటమే శివుడి ఔదార్యాన్ని ప్రకటిస్తుంది. దక్షప్రజాపతి అల్లుడైన చంద్రుడు తన 27 మంది భార్యల్లోనూ రోహిణి అంటేనే ఎంతో ప్రేమగా ఉండేవాడు. ఇది సహించలేని ఇతర భార్యలు తండ్రి అయిన దక్షుడికి భర్తపై ఫిర్యాదు చేస్తారు. దక్షుడు కోపంతో అల్లుడైన చంద్రుడిని శపిస్తాడు. ఆ శాపం పోగొట్టుకునే క్రమంలో శివుడి అనుగ్రహం పొందిన చంద్రుడు.. ఫాలనేత్రుడి సిగ మీద అలంకారంగా నిలిచాడు. అప్పటినుంచి శివుడు చంద్రశేఖరుడయ్యాడు.పరమేశ్వరుడి జటాజూటంలో చంద్రరేఖ ఉండటం శివుడు కాలస్వరూపుడనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. కాలాన్ని గణించే పద్ధతుల్లో చాంద్రమానానికి ప్రాశస్త్యం ఎక్కువ. అటువంటి కాలగణనకు ప్రధానమైన చంద్రుడు శివుడి అధీనంలో ఉన్నాడు. అంటే శివుడు కాలాధిష్ఠాన దైవం అని గ్రహించాలి. జ్యోతిషశాస్త్రం ప్రకారం చంద్రుడు మనసుకు కారకుడు. మనిషి సుఖ సంతోషాలన్నీ జాతక చక్రంలో చంద్రుడి సంచారం మీద ఆధారపడి ఉంటాయి. అటువంటి చంద్రుడు శివుడి అధీనంలో ఉన్నాడు. కాబట్టి శివారాధకులకు అయాచితంగా చంద్రుడి అనుగ్రహం కూడా దక్కుతుంది. ఫలితంగా మనోస్థైర్యం కలుగుతుంది.



మంచి మనసు ధర్మకార్యాల మీద నిమగ్నమవుతుంది. అంతిమంగా దైవపదం చేరుకునేందుకు ఇదే పునాదిగా నిలుస్తుంది.డమరుకం మోగ.. శబ్దాలు రాగశివుడి చేతిలోని డమరుకం కేవలం వాద్యం మాత్రమే కాదు. తత్వ చింతనకు అదొక వేదిక. మనం రాస్తున్న అక్షరాలకు శివయ్య చేతిలోని డమరుకమే ఉత్పత్తి స్థానమని శాస్త్రాలు చెబుతున్నాయి. ఇందుకు సంబంధించిన ఆసక్తికరమైన ఘటన ఒకటుంది. ఓసారి పరమేశ్వరుడు ఎంతో ఆనందంతో తాండవం చేస్తున్నాడట.నృత్తావసానే నటరాజరాజో నినాద ఢక్కాం నవపంచవారంఉద్ధర్తు కామః సనకాది సిద్ధాన్ ఏతత్ విమర్శే శివసూత్ర జాలం?తాను చేస్తున్న తాండవ నృత్యం చివరలో శివుడు తన డమరుకాన్ని మోగించాడు. ఆ సమయంలో 14 రకాలైన ధ్వనులు వెలువడ్డాయి. సనకాది మహర్షులు వీటిని గ్రహించారు. ఈ విధంగానే భాషాశాస్త్రం ఆవిర్భవించిందని పై శ్లోకానికి భావం. నర్తనం చివర్లో చేసిన డమరుక ధ్వని సాయంతో పరమ శివుడు వ్యాకరణ సూత్రాలకూ బీజం వేశాడు. ఆ పద్నాలుగు సూత్రాలను పాణిని కంఠస్తం చేసుకొని 'అష్టాధ్యాయి' అనే ప్రాథమిక వ్యాకరణ గ్రంథాన్ని రచించాడు. ఇందులో ఎనిమిది అధ్యాయాలు ఉండటం వల్ల ఈ గ్రంథం 'అష్టాధ్యాయి'గా ప్రసిద్ధి పొందింది. ఈ 14 సూత్రాలనే మహేశ్వర సూత్రాలు అంటారు. నటరాజు డమరుక దరువుల నుంచి ఉద్భవించిన మహేశ్వర సూత్రాలు వ్యాకరణానికి మూలం. శివునికీ, వ్యాకరణానికీ సంబంధం ఇదే. అందువల్లే శివాలయాలలో వ్యాకరణ మంటపాలు ఉంటాయి.డమరుకం వాయించటానికి ముందుగా డమరుకం మధ్యలో ఒక కొయ్యముక్క కడతారు. దానిని మణి అంటారు. డమరుకాన్ని కదిలించినపుడు మణి డమరుకానికి అటు ఇటు తగలటం ద్వారా డమరుకం నుంచి శబ్దం ఉత్పత్తి అవుతుంది. ఆ శబ్దం అంతులేని ఆనందాన్ని కలిగిస్తుంది.ఆకాశంలో శబ్ద గుణకాలు ప్రయాణిస్తాయి. మనం ఏదైనా మంత్రాన్ని జపం చేస్తున్నా, స్తోత్రాన్ని పారాయణం చేస్తున్నా వాటి నుంచి ఏర్పడే శబ్ద ప్రకంపనలు తరంగాలుగా మారి ఆకాశానికి చేరుకుంటాయి. అనంత ఆకాశంలో సంచారం చేసే శివ డమరుక ధ్వనులతో అవి సంయోగం చెందుతాయి. ఆవిధంగా సాధకుడికి పరమేశ్వర అనుగ్రహం కలుగుతుంది.నాగేంద్ర హారాయ పరమేశ్వరుణ్ని చూడగానే ఆయన మెడలో ఆభరణంగా వెలుగుతున్న వాసుకి కనిపిస్తుంది. సర్పరాజు వాసుకి తపస్సు చేసి శివుణ్ని మెప్పించి ఆయనకు కంఠహారంగా మారాడు. నిరంతరం స్వామిసేవలో తరిస్తుంటాడు. కశ్యప ప్రజాపతికి ఉన్న పద్నాలుగు మంది పత్నుల్లో వినత, కద్రువలు కూడా ఉన్నారు. వినతకు గరుత్మంతుడు, అనూరుడు ఇద్దరు కుమారులు. వీరిలో అనూరుడు సూర్యుని రథసారథిగా బాధ్యతలు నిర్వహిస్తుంటాడు. కద్రువకు వెయ్యిమంది సర్పాలు సంతానం.వీరిలో పెద్దవాడు ఆదిశేషువు. పాల సముద్రం సమీపంలోని ఉచ్చైశ్రవాన్ని (గుర్రం) దూరం నుంచి చూసిన కద్రువ తన సోదరి వినతతో దాని తోక నల్లగా ఉందని చెబుతుంది. అయితే వినత అంగీకరించకుండా తోక కూడా తెల్లగానే ఉంటుందని పేర్కొంటుంది. తోక నల్లగా ఉంటే అక్క తన దగ్గర వెయ్యేండ్లు పరిచారికగా ఉండాలనీ, తోక తెల్లగానే ఉంటే తానే వినత దగ్గర వేయి సంవత్సరాలు బానిసగా ఉంటానని కద్రువ పందెం కాస్తుంది.ఇంతలో రాత్రి కావడంతో పొద్దున వచ్చి పరీక్షిస్తామని వెళ్లిపోతారు. గుర్రం తోక తెల్లగానే ఉండటంతో పందెంలో ఎలా నెగ్గాలా అన్న సంశయంలో పడుతుంది కద్రువ. తన కుమారులను పిలిచి 'నల్లగా ఉన్న మీరు వెళ్లి గుర్రం తోకను చుట్టుకోవాల'ని కోరుతుంది. దానికి వారు అంగీకరించరు. ఇది ధర్మసమ్మతం కాదంటారు. దీంతో ఆగ్రహం చెందిన కద్రువ 'భవిష్యత్తులో జరిగే సర్పయాగంలో పడి నశించిపోతారు' అని పుత్రులను శపిస్తుంది.శాపంతో భీతిల్లిన కొన్ని సర్పాలు తల్లి మాట ప్రకారం గుర్రం తోకను పట్టుకోవడంతో నిజమేనని భ్రమించిన వినత అన్న మాట ప్రకారం కద్రువ దగ్గర దాసిగా పనిచేస్తుంది. గరుత్మంతుడు తన తల్లిని బానిస బంధనాల నుంచి విముక్తి కలగజేస్తాడు. కద్రువ మాట అంగీకరించని ఆదిశేషువు శ్రీమహావిష్ణువు కోసం ఘోరతపస్సు చేస్తాడు. స్వామి ప్రత్యక్షమై ఆదిశేషువును తన తల్పంగా చేసుకుంటాడు. దీంతో ఆదిశేషువుకు ఎలాంటి మృత్యుభయం లేకుండా పోతుంది. రెండోవాడైన వాసుకి మహాశివుడి కోసం తపస్సు చేస్తాడు. శివుడు ప్రత్యక్షమై వాసుకికి మృత్యుభయం లేకుండా చూసేందుకు తన మెడలో నాగాభరణంగా చేసుకుంటాడు. శివుడు మృత్యుంజయుడు. దీంతో వాసుకికి కూడా ఎలాంటి మృత్యువు దరిలోకి రాకుండా పోయింది. ఆ నాటి నుంచి వాసుకి మహాశివుని మెడలో దర్శనమిస్తుంటాడు. సర్పాన్ని మెడలో ఆభరణంగా ధరించినవాడు కాబట్టి పరమేశ్వరుడు నాగాభరణుడు, నాగభూషణుడు అయ్యాడు.శివుడు సర్పాల్ని ధరించటం వెనుక లోతైన సందేశం దాగి ఉంది. పాములు నిరంతర జాగరూకతకు ప్రతీకలు. శివారాధకులు కూడా అంత జాగరూకతతో ఉండాలనే సందేశం ఇందులో దాగుంది. శివుడి మెడలో మూడు చుట్టలు తిరిగి ఉండే సర్పం కాలచక్రానికి సంకేతం. భూత, భవిష్యత్, వర్తమాన కాలాలే ఈ మూడు చుట్టలు. ఈ మూడు కాలాలతోనే సమస్తమైన ప్రపంచ చర్య జరుగుతుంటుంది. కుండలిని శక్తి సర్పాకృతిని పోలి ఉంటుంది. పాము గర్వానికి సూచిక. తన గర్వాన్ని ఎవరైతే గెలుస్తారో వారే తనకు ఆభరణాలు అవుతారనేది సర్పాభరణాలు ధరించడం వెనుక ఉండే సందేశాల్లో ఒకటిగా గుర్తించాలి.నందివాహన పరమేశ్వరశివుడి వాహనం నంది. కేవలం వాహనం మాత్రమే కాదు భక్తులకు శివయ్యకు మధ్య వారధి కూడా బసవయ్యే. ఆలయానికి వచ్చిన భక్తులు నంది కొమ్ముల ద్వారా శివలింగాన్ని దర్శనం చేసుకుంటారు. నంది ధర్మానికి ప్రతీక. శివుడు ఎక్కడ కొలువుంటే అక్కడ నంది ఉంటాడు.

నంది లేని శివాలయం ఉండదు. అంటే శివుడు ఎక్కడ ఉంటాడో అక్కడ ధర్మం కొలువై ఉంటుందని అర్థం. నంది పశుజాతికి చెందింది. పశువు అంటే పాశంతో కట్టినదని అర్థం. మనమందరమూ పశువులమే. వివిధ రకాలైన పాశాలతో కట్టబడి ఉంటాం. ఈ పాశాలన్నీ తొలగిపోతేనే పరమేశ్వర సాక్షాత్కారం కలుగుతుంది. ఇది జరగాలంటే నందిలా నిరంతరం శివ సాన్నిధ్యంలో గడపాలి. అంటే తనువు, మనసు శివమయం కావాలి. నంది అందించే సందేశం ఇదే.

# సందేశ్‌ఖాలీ మహిళలతో కలిసి మమతా ర్యాలీ.. మోదీపై విమర్శలు

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ మహిళలతో కలిసి కోల్‌కతాలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. టీఎంసీ నేతల లైంగిక దాడుల ఆరోపణలతో రగులుతున్న సందేశ్‌ఖాలీ దీవికి చెందిన మహిళలు కూడా ఇందులో పాల్గొన్నారు. 'మహిళల హక్కులు, మా నిబద్ధత' అన్న నినాదంతో సాగిన ఈ ర్యాలీలో బీజేపీతోపాటు ప్రధాని మోదీని మమతా బెనర్జీ విమర్శించారు. బెంగాల్‌లో మహిళలను హింసిస్తున్నట్లు బీజేపీ నేతలు ఆరోపించడాన్ని ఖండించారు. బెంగాల్‌లోనే మహిళలు అత్యంత సురక్షితమని, దీనిని తాను నిరూపించగలనని సవాల్ చేశారు.కాగా, ప్రధాని మోదీ పేరు ప్రస్తావించకుండా పరోక్షంగా ఆయనపై మమతా బెనర్జీ మండిపడ్డారు. 'మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు, హత్రాస్‌లో ఒక మహిళపై అత్యాచారం చేసి, ఆమె మృతదేహాన్ని బలవంతంగా దహనం చేసినప్పుడు, ఆయన (మోదీ) ఎక్కడ ఉన్నారు?' అని ప్రశ్నించారు. బిల్కిస్ (బానో)ను మీరు మరిచిపోయారా? అని నిలదీశారు.మరోవైపు కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యాయ బీజేపీలో చేరడంపై మమతా బెనర్జీ స్పందించారు. 'ఒక బీజేపీ బాబు గద్దె మీద కూర్చున్నాడు. ఆయన ఇప్పుడు బీజేపీలో చేరాడు. మీరు వారి నుంచి న్యాయం ఎలా ఆశిస్తారు?' అని ఎద్దేవా చేశారు. కాగా, మార్చి 8న శివరాత్రితోపాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# కేబిన్ సిబ్బందితో వాగ్వాదం.. మహిళా ప్రయాణికురాలిని విమానం నుంచి దింపేసిన ఎయిర్ ఇండియా

**హైదరాబాద్ :**ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా గత కొన్ని రోజులుగా తరచూ ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటూనే ఉంది. గతేడాది ఆరంభంలో మూత్ర విసర్జన ఘటనలతో తరచూ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కూడా ఫుడ్ విషయం, క్యాబిన్ సిబ్బంది, ప్రయాణికుల ప్రవర్తన ఇలా తరచూ ఏదో ఒక వివాదం ఎయిర్ ఇండియా సంస్థను వెంటాడుతూనే ఉంది. తాజాగా కేబిన్ సిబ్బందితో వాగ్వాదానికి దిగిన కారణంతో మహిళా ప్రయాణికురాలిని విమానం నుంచి దించేసి మరో వివాదంలో చిక్కుకుంది.

మార్చి 5వ తేదీన ఢిల్లీ నుంచి లండన్‌కు వెళ్తున్న ఏఐ 161 విమానంలో మహిళా ప్రయాణికురాలు కేబిన్ సిబ్బందితో వాగ్వాదానికి దిగింది. దీంతో పైలట్ సూచనల మేరకు ఆమెను సిబ్బంది విమానం నుంచి కిందకు దింపేశారు. ఈ విషయాన్ని ఎయిర్ ఇండియా అధికార ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న ఆ మహిళా ప్రయాణికురాలు బిజినెస్ క్లాస్‌లో టికెట్ బుక్ చేసుకున్నట్లు తెలిపారు. విమానం టేకాఫ్‌కు ముందు సిబ్బందితో వాగ్వాదానికి దిగినట్లు చెప్పారు.




## పెదనాన్న దశదిన ఖర్మకు వెళ్లి మృత్యు ఒడిలోకి.. మహబూబాబాద్ జిల్లాలో ఘటన



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పెదనాన్న దశదిన ఖర్మకు వెళ్లి ఓ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఈ విషాదకర సంఘటన కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..

నలమాస ప్ర కా ష్ అనే వ్యక్తి తన పెదనాన్న దశ దిన కర్మ సందర్భంగా స్నానం చేసేందుకు బావిలో దూకాడు.అయితే బావిలోని పూడిక మట్టిలో తల ఇరుక్కుపోవడంతో ఊపిరాడక మృతి చెందాడు. గమనించిన స్థానికులు మృతదేహాన్ని బ యటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రకాష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## టాప్ కాఫీస్ గ్లోబల్ జాబితాలో రెండో స్థానంలో భారత ఫిల్టర్ కాఫీ



**హైదరాబాద్ :**పొద్దున లేవగానే కాఫీ లేకుండా ప్రపం చవ్యా ప్తంగా మనలో చాలా మం దికి రోజు ప్రార ంభం కాదు. అయితే కోట్లాది మంది ఇష్ట పడే ఈ కాఫీలో ఎన్నో వెరై టీలు, తయా రుచేసే పద్ధతులు న్నాయి. ఇక ప్రము ఖ ఫుడ్, ట్రావెల్ గైడ్ ప్లాట్‌ఫాం టేస్ట్ అట్లాస్ ఇటీవల ప్రపంచంలో టాప్ 38 కాఫీల జాబితాను ప్రకటించింది.ఈ జాబితాలో క్యూబన్ ఎస్‌ప్రెసో నెంబర్ 1 స్థానాన్ని ఆక్రమించగా మన ఇండియన్ ఫిల్టర్ కాఫీకి రెండో ర్యాంక్ దక్కింది. ఇక ఇండియన్ ఫిల్టర్ కాఫీని సులభమైన రీతిలో ఇండియన్ కాఫీ ఫిల్టర్ మెషీన్‌తో సిద్ధం చేస్తారు.

దక్షిణాదిలో ఈ కాఫీ తయారీ పేరొందింది. చాలా మంది వ్యక్తులు రాత్రిపూట ఫిల్టర్‌ను ఏర్పాటు చేస్తారు, దీంతో వారు ఉదయాన్నే తాజాగా తయారుచేసిన కాఫీ మిశ్రమం సిద్ధంగా ఉంచుకుంటారు. ఈ మిశ్రమాన్ని వెచ్చని పాలు మరియు చక్కెరతో కలుపుతారు. చిన్న గ్లాసులో ఈ కాఫీని సర్వ్ చేస్తారు. ఇక టేస్ట్ అట్లాస్ ప్రకటించిన జాబితాలో టాప్ టెన్ కాఫీలను పరిశీలిస్తే..క్యూబన్ ఎస్‌ప్రెసో (క్యూబా),సౌతిండియన్ కాఫీ (ఇండియా),ఎస్‌ప్రెసో ఫ్రిడో (గ్రీస్),ఫ్రిడో క్యాపుచినో (గ్రీస్),క్యాపుచినో (ఇటలీ)టర్కిష్ కాఫీ (టర్కీ),రిస్ట్రెట్టో (ఇటలీ),ఫ్రాప్ (గ్రీస్),ఇస్కాఫీ (జర్మనీ),వియత్నమీస్ ఐస్డ్ కాఫీ (వియత్నాం).

# నెలాఖారు నాటికి 15 కోట్లకు విమాన ప్రయాణికులు



**ముంబై :** దేశవ్యాప్తంగా విమాన ప్రయాణికులు అంతకంతకు పెరుగుతున్నారు. ఈ నెలా ఖరుకల్లా 15-15.5 కోట్ల మందికి చేరుకునే అవకాశం ఉన్నదని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. కరోనా కంటే ముందు ఏడాది 14.12 కోట్ల మంది ప్రయాణించారు. దేశీయ విమానయాన రంగం నిలకడైన వృద్ధిని సాధించనున్నదని, ముఖ్యంగా దేశీ య, అంతర్జాతీయ ప్రయాణికులు పెరగడం ఇందుకు కారణమని విశ్లేషించింది. విమాన ఇం ధన ధరలు తగ్గుముఖం పట్టడం, విదేశీ మారకం రేట్లు యథాతథంగా ఉండటం విమా నయాన సంస్థలకు లాభం చేకూరుతున్నదని ఇక్రా వర్గాలు వెల్లడించాయి. ఏప్రిల్-ఫిబ్రవరిలో సరాసరిగా కిలో లీటర్ ఏటీఎఫ్ ధర రూ.1,03,547కి తగ్గింది. ఏడాది క్రితం ఇదే సమ యంలో రూ.1,20,978గా ఉన్నది. అయినప్పటికీ 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఉన్న రూ.64,715 కంటే 60 శాతం అధికం. విమానయాన సంస్థల నిర్వహణలో 30-40 శాతం ఇంధన ఖర్చులే.

## కార్డుల ఎంపికలో కస్టమర్లకు స్వేచ్ఛనివ్వండి.. బ్యాంకులకు ఆర్బీఐ ఆదేశం




**ముంబై :** క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను కొత్తగా జారీచేసే సమయంలో అర్హత ఉన్న కస్టమర్లకు వారికి నచ్చిన నెట్‌వర్క్ నుంచే సదరు కార్డులను ఎంచుకునే అవకాశం కల్పించాలని బ్యాంకులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆదేశించింది. అలాగే ఇప్పటికే ఉన్న ఖాతాదారులకూ కార్డు రెన్యువల్ చేసేటప్పుడు ఈ సౌకర్యాన్నివ్వాలని స్పష్టం చేసింది. కాగా, క్రెడిట్ కార్డుల్ని జారీచేసే సంస్థలు కార్డ్ నెట్‌వర్క్‌తో ఏ రకమైన ఒప్పందాలు చేసుకోరాదని కూడా ఆర్బీఐ తాజా సర్క్యులర్‌లో తెలిపింది.దీనివల్ల కస్టమర్లు వారికి నచ్చిన నెట్‌వర్క్‌ను ఎంచుకునే అవకాశం లేకుండా పోతుందని చెప్పింది. ఆర్బీఐ నిర్ణయంతో ఆయా కార్డుల ప్రయోజనాలు కస్టమర్లకు విస్తృత రీతిలో అందనున్నాయి. ఇదిలావుంటే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆంక్షల నేపథ్యంలో 80-85 శాతం పేటీఎం వ్యాలెట్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తడం లేదని, మిగిలినవారూ ఇతర బ్యాంకులతో లింక్ చేసుకోవాలని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సూచించారు.

# సరికొత్త స్థాయికి సూచీలు

### దేశీయ స్టాక్ మార్కెట్ల జోరు కొనసాగుతున్నది



**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్ల జోరు కొనసాగుతున్నది. రోజుకొక చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్న సూచీలు బుధవారం మరో రికార్డును సొంతం చేసుకున్నాయి. నష్టా ల్లో ప్రారంభమైన సూచీలకు ప్రైవేట్ బ్యాం కులు, ఐటీ రంగ షేర్ల నుంచి లభించిన మద్ద తుతో తిరిగి కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు కూడా మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ తొలిసారిగా 74 వేల మార్క్‌ను అధిగమించింది. స్టాక్ మార్కెట్ చరిత్రలో ఈ మైలురాయికి చేరుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇంట్రాడేలో 474 పాయింట్లు పెరిగి 30 షేర్ల ఇండెక్స్ సూచీ చివరకు 408.86 పాయింట్లు అందుకొని 74,085.99 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 74,152 పాయింట్ల ఆల్-టైం హైకీ చేరుకున్న సూచీకి ముగింపు కూడా గరిష్ఠ స్థాయి. మరో సూచీ నిఫ్టీ సైతం 117.75 పాయింట్లు అందుకొని చారిత్రక గరిష్ఠ స్థాయి 22,474.05 పాయింట్లను తాకింది. ఇంట్రాడేలో 140 పాయింట్లు పెరిగి 22,497.20 పాయింట్లను అందుకున్న సూచీ చివర్లో ఈ లాభాలను నిలుపుకోలేకపోయింది.ప్రైవేట్ బ్యాంక్,

ఫార్మా రంగ షేర్ల జోరుతొలి సెషన్‌లో భారీగా నష్టపోయిన సూచీలకు ప్రైవేట్ బ్యాంకింగ్, ఫార్మా రంగ షేర్లు దన్నుగా నిలిచాయి. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన యూరోపియన్ మార్కెట్లు తిరిగి కోలుకోవడం సూచీలకు కిక్కునిచ్చింది. కొటక్ మహీంద్రా షేరు మూడు శాతం వరకు లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. అమెరికా ఫెడ్ చైర్మన్ వ్యాఖ్యలతో అంతర్జాతీయ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడైనప్పటికీ, దేశీయ సూచీలు స్మార్ట్‌గా రికవరి బాట పట్టాయని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

# క్లెయిమ్స్ సెటిల్‌మెంట్లలో స్టార్




**హైదరాబాద్ :** దేశీయ అతిపెద్ద రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్(స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్) రికార్డు సృష్టించింది. హెల్త్ బీమా సేవలు ప్రారంభించిన 2006 నుంచి ఇప్పటి వరకు కోటికి పైగా క్లెయిమ్‌లను పరిష్క రించింది. ఈ మైలురాయికి చేరుకున్న దేశీయ తొలి స్వతంత్ర ఆరోగ్య బీమా కంపెనీ ఇదే కావడం విశేషం. ఈ అవధిలో కంపెనీ దేశవ్యా ప్తంగా నగదు రహిత, రీయంబర్స్‌మెంట్ క్లెయిమ్‌ల కోసం రూ.44 వేల కోట్లకు పైగా చెల్లింపులు జరిపింది. వినియోగదారులు సంస్థపై ఉంచిన నమ్మకానికి ఈ మైలురాయి నిదర్శనమని కంపెనీ ఎండీ, సీఈవో ఆనంద్ రాయ్ తెలిపారు. దేశవ్యాప్తంగా సంస్థకు 877 శాఖలు ఉండగా, ఎక్కువ క్లెయిమ్‌లు మహారాష్ట్రలోనే పరిష్కరించింది. ఆ తర్వాతి రాష్ట్రాల్లో తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఢిల్లీలు ఉన్నాయి.సంస్థ సెటిల్ చేసిన క్లెయిమ్‌లలో 14 శాతం సీనియర్ సిటిజన్లకు సంబంధించినవి కాగా, 61 శాతం ఇతరులవి, 25 శాతం పిల్లలకు సంబంధించినవని పేర్కొన్నారు. ఈ గణాంకాలు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అన్ని వయస్సుల వారి విస్తృత శ్రేణిని చాటి చెబుతున్నదన్నారు. జీవితంలోని ప్రతి దశలో ఆరోగ్య బీమా కవరేజ్ ప్రాముఖ్యత ఉన్నదని, ప్రస్తుతం ప్రాథమిక అవసరంగా మారిందన్నారు. జ్వరం, అంటు వ్యాధులు క్లెయిమ్‌లకు ప్రముఖ కారణాలు కాగా, మొత్తం క్లెయిమ్‌లలో వీటి వాటా 20 శాతంగా ఉన్నదన్నారు. మిగతా క్లెయిమ్‌లలో జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రో ఎంటరాలజి, ఆర్థోపెడిక్స్‌కు సంబంధించిన క్లెయిమ్‌లు తదుపరి స్థానాల్లో ఉన్నాయి.

# హైదరాబాద్‌లో జియో-బీపీ ఈవీ చార్జింగ్ స్టేషన్



**న్యూఢిల్లీ :** ప్రముఖ ఇంధన విక్రయ సంస్థ జియో-బీపీ..దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహన(ఈవీ)చార్జింగ్ మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ హీరానందానితో ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందంలో భాగంగా హీరానందానికి ముంబై, చెన్నై,చేయబోతున్నది.

# ఏఐపై కీలక వివరాలు వెల్లడించిన తాజా అధ్యయనం

**న్యూఢిల్లీ:** ఏఐ రాకతో మనుషులు చేసే పలు ఉద్యోగాలను ఏఐ రీప్లేస్ చేస్తుందనే ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో తాజా అధ్యయనం భిన్న కోణాన్ని ఆవిష్కరించింది. ఏఐ ఉద్యోగులకు సహ కరిస్తుందని, వాస్తవంగా ఇది వారి పని అనుభవాన్ని, సామర్థ్యాన్ని పెంచుతుందని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. వర్క్ రిలేషన్‌షిప్ ఇండెక్స్ పేరిట హెచ్‌పీ చేపట్టిన ఈ తాజా అధ్యయనం ఆసక్తికర వివరాలు వెల్లడించింది.ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతూ విపరీ తమైన ఒత్తిడికి గురువుతండగా ఏఐ వారి పనిభారాన్ని తగ్గిస్తూ, వారి టాస్క్‌లను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఒత్తిడిని నివారిస్తుందని ఈ అధ్యయనంలో వెల్లడైంది. పనిలో ఒత్తిళ్లను ఎదుర్కొనే క్రమంలో ఏఐ తమకు సాయపడుతుందని ఉద్యోగులు నమ్ముతున్నారు. భారత్ సహా 12 దేశాల్లోని 15,600 మందిని ఈ సర్వే పలుకరించి కీలక వివరాలు రాబట్టింది. ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఏఐ తమ ఉద్యోగాన్ని సరళతరం చేస్తుందని 76 శాతం మంది ప్రొఫెషనల్స్ వెల్లడించారు.ఏఐ పట్ల చాలా ఆసక్తికరంగా ఉన్నామని 75 శాతం మంది వెల్లడించగా, పరిణితి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో పనిచేసే ఉద్యోగులు 44 శాతం మంది ఈ తరహా అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. ఉద్యోగుల సామర్థ్యాలకు పదునుపెట్టి, ఉత్పాదక వాతావరణాన్ని సాను కూలంగా మార్చే సత్తా ఏఐకి ఉందని అధ్యయనం వెల్లడించింది. ఏఐ సామర్థ్యాన్ని ఉద్యోగులకు వివరించేలా బిజినెస్ లీడర్స్ చొరవచూపాలని, ఏఐని అర్థం



చేసుకుని ఆమోదించాలని హెచ్‌పీ వర్క్‌ఫోర్స్ సొల్యూషన్స్, హెచ్‌పీ ఇంక్ పేర్కొన్నారు.

# గోల్డ్ బాండ్లకు మస్తు గిరాకీ..

## ఫిబ్రవరిలో రూ.8 వేల కోట్ల విలువైన ఎస్‌జీబీల అమ్మకాలు

**ముంబై :** దేశంలో గోల్డ్ బాండ్లు హాట్ కేకులను తలపి స్తున్నాయి. సహజంగానే బంగారంపై ఇష్టాన్ని కనబర్చే భారతీ యులు.. ట్రెండ్‌కు తగ్గట్టు రూటు మార్చేశారు. పెట్టుబడులపై పెరుగుతున్న అవగాహన నేపథ్యంలో అంతా ఇప్పుడు గోల్డ్ బాండ్లపై దృష్టి పెడుతున్నారు మరి. గత నెలలో అమ్ముడుపోయిన పసిడి బాండ్లే ఇందుకు నిదర్శనం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా వివరాల ప్రకారం ఫిబ్రవరిలో భారతీయులు 12.78 టన్నులకు సమానమైన సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)ను కొన్నారు. వీటి విలువ రూ.8,008.38 కోట్లు (966 మిలియన్ డాలర్లు). ఇప్పటిదాకా ఇదే అత్యంత గరిష్ఠమని ఆర్బీఐ ప్రకటించింది. సరిగ్గా 8 ఏండ్ల 2 నెలల క్రితం (2015 నవంబర్ 30) ఆర్బీఐ భారత్‌లో గోల్డ్ బాండ్లను పరిచయం చేసింది. అప్పట్నుంచి చూస్తే ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన విక్రయాల విలువే ఎక్కువ.ధరలు పెరిగినా..దేశంలో ఆల్‌టైమ్ హై శ్రేణిలో బంగారం ధరలు కదలాడుతున్నాయి. ఇక స్టాక్ మార్కె ట్లూ మునుపెన్నడూలేని స్థాయిల్లోనే ట్రేడ్ అవుతున్నది చూస్తూనే ఉన్నాం. అయినప్పటికీ గోల్డ్ బాండ్లను కొనేందుకు దేశీయ మదుపరులు పెద్ద ఎత్తునే ఆసక్తి కనబర్చారు. గత నెల ఆర్బీఐ జారీ చేసిన ఎస్‌జీబీల ధర రికార్డు స్థాయిలో గ్రాముకు రూ.6,263గా ఉన్నది. అయినా డిమాండ్ మాత్రం తగ్గక పోవడం విశేషం. ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) 44.33 టన్నుల (రూ.27,032 కోట్లు)కు సమానమైన గోల్డ్ బాండ్లు అమ్ముడుపోయాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో ఈ స్థాయి విక్ర యాలు జరుగడం ఇదే తొలిసారి. ఇప్పటిదాకా ఆర్బీఐ జారీ చేసిన ఎస్‌జీబీల్లో ఈసారి అమ్ముడుపోయిన వాటి వాటా 31 శాతంగా ఉన్నది. గడిచిన ఎనిమిదేండ్లలో 141.88 టన్నుల (రూ.71,284 కోట్లు)కు సమానమైన గోల్డ్ బాండ్లను ఆర్బీఐ జారీ చేసింది. తొలిసారి 2015 నవంబర్‌లో విక్రయించిన గోల్డ్ బాండ్లు 913 కిలోలు. రెండోసారి 2016 ఫిబ్రవరిలో 2.86 టన్నులకు సమానమైన గోల్డ్ బాండ్లను అమ్మింది. వీటిల్లో పెట్టుబడులు




పెట్టిన మదుపరులకు లాభం వరుసగా 128 శాతం, 141 శాతంగా ఉండటం గమనార్హం. 2015లో ఇష్యూ ధర గ్రాము రూ.2,684గా ఉన్నది. ఇప్పుడది రూ.6,132కు చేరింది. 2016లో ఇష్యూ ధర రూ.2,600. ప్రస్తుతం రూ.6,271 వస్తున్నది.ఏమిటీ గోల్డ్ బాండ్లు?నగలు, కడ్డీలు, నాణేలు తదితర భౌతిక బంగారానికి చట్టబద్ధ పత్ర రూపమే ఈ సావరిన్ గోల్డ్ బాండ్లు (ఎస్‌జీబీ). కేంద్ర ప్రభుత్వం తరఫున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వీటిని జారీ చేస్తుంది. కాబట్టి అత్యంత సురక్షితమైన పెట్టుబడులుగా వీటిని పేర్కొనవచ్చు. ఈ బాండ్లకు 8 ఏండ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. అయినప్పటికీ ఐదేండ్ల తర్వాత నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు వీలుంటుంది. సెకండరీ మార్కెట్‌లో అప్పటి గోల్డ్ రేటు ప్రకారం తిరిగి అమ్ముకోవచ్చు. బ్యాంకులు, కొన్ని పోస్టాఫీసుల ద్వారా ఈ బాండ్లను కొనుక్కోవచ్చు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ), స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలు కూడా విక్రయిస్తాయి. ఇక బాండ్ల ధరను వాటిని జారీ చేయడానికి ముందున్న 3 రోజుల 24 క్యారెట్ బంగారం ముగింపు ధర (భారతీయ బులియన్, జ్యుయెల్లర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) లిమిటెడ్ నిర్దేశించిన రేట్ల)ల సగటు ఆధారంగా నిర్ణయిస్తారు. ఈ ఎస్‌జీబీ స్కీంతో 2.5 శాతం వార్షిక కూపన్ వడ్డీరే టు ఉంటుంది. మదుపరులకు ఆర్నెళ్లకోసారి దీని ప్రకారం చెల్లింపులు జరుగుతాయి. కాగా, ఇండివీడ్యువల్స్, హిందూ అవిభాజ్య కుటుంబాలకైతే గ్రాము నుంచి 4 కిలోలదాకా, సంస్థలు-ట్రస్టులకైతే గరిష్ఠంగా 20 కిలోల వరకు పెట్టుబడికి అవకాశముంటుంది. బాండ్‌కున్న మార్కెట్ విలువలో 75 శాతం వరకు రుణంగా పొందవచ్చు. బాండ్లను వాటి పూర్తి కాలపరిమితైన ఎనిమిదేండ్లూ ఉంచుకుంటే ఆ తర్వాత వచ్చే దానిపై క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ ఉండదు. అయితే ఈ 8 ఏండ్ల కాలంలో వాయిదాల్లో పొందే వడ్డీ ఆదాయంపై మాత్రం పన్ను పడుతుంది. మీమీ ఆదాయ పన్ను శ్లాబుల ప్రకారం ఇది వర్తిస్తుంది.మరో నయా రికార్డు దేశీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ధరలు బుధవారం మరింత పెరిగి మరో ఆల్‌టైమ్ హైని తాకాయి. ఢిల్లీలో 24 క్యారెట్ పుత్తడి ధర రూ.150 అందుకుని రూ.65,150గా నమోదైంది. గ్లోబల్ మార్కెట్ జోష్‌కు దేశీయంగా పెండ్లిళ్ల సీజన్ తోడవడంతో రేట్లు క్రమేణా పుంజుకుంటున్నాయి. హైదరాబాద్‌లోనూ రూ.280 ఎగిసి రూ.65,130కి చేరింది. 22 క్యారెట్ గోల్డ్ రూ.250 ఎగబాకి రూ.59,700లుగా ఉన్నది. ఇక కిలో వెండి ధర ఢిల్లీలో రూ.400 పుంజుకొని రూ.74,500లను తాకింది. కాగా, అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు గోల్డ్ రికార్డు స్థాయిలో 2,122 డాలర్లు పలుకగా, ఫ్యూచర్ మార్కెట్‌లో 2,155 డాలర్లుగా ట్రేడ్ అవుతుండటం గమనార్హం.గోల్డ్ బాండ్లలో పూర్తికాల పెట్టుబడులతో వచ్చే రాబడిపై పన్నులు లేకపోవడం, ఇతర ప్రత్యామ్నాయ పెట్టుబడి సాధనాల్లో లభించేదానికన్నా ఆకర్షణీయ ప్రయోజనాలు ఉండటం, రిస్క్ తక్కువ కావడం, నానాటికీ పెరుగుతూపోతున్న బంగారం ధరలు వంటివి ఎస్‌జీబీలకు డిమాండ్‌ను పెంచుతున్నాయి.-నిలేశ్ షా, కొటక్ మహీంద్రా ఏఎంసీ ఎండీ మధ్య, దీర్ఘకాలిక పెట్టుబడులకు ఈ సావరిన్ గోల్డ్ బాండ్లు ఎంతో అనువైనవని చెప్పవచ్చు. పెరుగుతున్న బంగారం ధరలతో మూలధనం విలువ కూడా పెరుగుతూపోతుంటుంది. వడ్డీ ప్రయోజనమూ బాగుంటుంది.

# బెంగళూరు కేఫ్‌లో పేలుడు ఘటన.. మాస్క్, క్యాప్ లేకుండా నిందితుడి ఫొటోలు

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన బెంగళూరులోని ప్రముఖ రామేశ్వరం కేఫ్ పేలుడు ఘటన నిందితుడికి సంబంధించిన తాజా ఫొటోలు బయటకు వచ్చాయి. అతడు ముఖానికి మాస్క్ తలకు క్యాప్ లేకుండా బస్సులో ప్రయాణిస్తున్న ఫొటోలు ప్రస్తు తం వెలుగులోకి వచ్చాయి. చేతిలో బ్యాగ్ పట్టు కొని ముఖా నికి మాస్క్, తలకు క్యాప్ లేకుండా బస్సులో కూర్చున్నట్లు ఫొటోల్లో కనిపించింది. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతు న్నాయి. మరోవైపు ఈ ఘటనపై ఎన్ఐఏ అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ప్రధాన నిందితుడి కోసం పలు ప్రాంతాల్లో తీవ్రంగా గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల



1న జరిగిన బాంబు పేలుడు ఘటన నిందితుడి వివరాలు అందిస్తే రూ.10 లక్షల రివార్డు ఇస్తామని ఎన్ఐఏ ప్రకటించింది. ఈ మేరకు 'వాంటెడ్' పోస్టర్‌ను బుధవారం విడుదల చేసింది. నిందితుడి ఆచూకీ తెలిపిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపింది. ఎన్ఐఏ షేర్ చేసిన పోస్టర్‌లో అనుమానితుడు టోపీ, మాస్క్, కళ్లకు అద్దాలు ధరించి ఉన్నాడు. అనుమానితుడి వివరాలు తెలిపేందుకు ఫోన్ నంబర్లు, ఈ-మెయిల్స్ ఇచ్చింది.కర్ణాటక రాజధాని బెంగళూరులోని ప్రముఖ రెస్టారెంట్ రామేశ్వరం కేఫ్లో శుక్రవారం బాంబ్ బ్లాస్ట్ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే.

# పొడిచిన పొత్తు.. ఒడిశాలో బీజేడీ 13

### బీజేపీ 8 ఎంపీ స్థానాలకు పోటీ!

**భువనేశ్వర్:** ఒడిశాలో పాత మిత్రులు ఒక్కటయ్యారు. 11 సంవత్సరాల తర్వాత అధికార బిజూ జనతాదళ్ , బీజేపీ మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేయనున్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని 21 స్థానాలకు గాను ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బీజేడీ 13 స్థానాల్లో, బీజేపీ 8 చోట్ల పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈమేరకు ఇరు పార్టీలు ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. అయితే బీజేపీ మాత్రం 9 ఎంపీ సీట్లు, 55 అసెంబ్లీ స్థానాలు



కోరుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎంపీలు, 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో 2009 తర్వాత ఇరు పార్టీలు కలిసి పోటీచేయడం ఇదే తొలిసారి.బీజేడీ, బీజేపీలు మొదటిసారిగా 1998 ఎన్నికల్లో కలిసి పోటీచేశారు. 11 ఏండ్లపాటు కొనసాగిన ఇరు పార్టీల స్నేహానికి బ్రేక్ పడింది. 2009 ఎన్నికల సందర్భంగా 63 అసెంబ్లీ స్థానాలకు బదులుగా 40 చోట్ల, తొమ్మిది ఎంపీ సీట్లకు బదులు ఆరు స్థానాలే ఇస్తామని కమలం పార్టీకి బీజేడీ ప్రతిపాదించింది. అందుకు ఒప్పుకోని బీజేపీ అధిష్ఠానం ఒటరిగా పోటీచేసింది. దీంతో ఎన్డీఏ నుంచి బీజేడీ వెలుపలికి వచ్చింది. అయినప్పటికీ కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వానికి ఆ పార్టీ వస్తున్నది.

# నయా 'థౌజండ్‌వాలా'.. చరిత్రను తిరగరాస్తున్న కుర్ర హిట్టర్

భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరో ఘనత సాధించాడు. ఇంగ్లండ్ సిరీస్ దంచి కొడుతున్న యశస్వీ టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ధర్మశాల టెస్టులో షోయబ్ బషీర్ బౌలింగ్‌లో బౌండరీ బాది యశస్వీ ఈ మైలురాయికి చేరువయ్యాడు. దాంతో, తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే వెయ్యి పరుగులు బాదిన రెండో భారత క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు.ఈ చిచ్చరపిడుగు 16 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. మాజీ ఆటగాడు వినోద్ కాంబీ 14 ఇన్నింగ్స్‌ల్లోనే వెయ్యి రన్స్ కొట్టాడు. 18 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యి పరుగులు కొట్టిన ఛతేశ్వర్ పూజారా మూడో స్థానానికి పడిపోయాడు.నిరుడు టెస్టుల్లో అరంగేట్రం చేసిన యశస్వీ విధ్వసంక ఇన్నింగ్స్‌లతో దిగ్గజాలకు సవాల్ విసిరాడు. తన కచ్చితమైన ఫుట్‌వర్క్, టైమింగ్‌తో చెలరేగుతున్న యశస్వీ తక్కువ మ్యాచుల్లోనే వెయ్యి రన్స్ బాదిన ఐదో ఆటగాడిగా మరో రికార్డు నెలకొల్పాడు. ఆసీస్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ 7 మ్యాచుల్లోనే ఈ మైలురాయికు చేరుకోగా.. యశస్వీ 9 వ మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఎవర్టన్ వీకెస్, హెర్‌బెర్ట్ సట్‌క్లిఫె, జార్జ్ హెడ్లేలు 9 మ్యాచుల్లో వెయ్యి రన్స్ కొట్టారు.చిన్నవయసులోనే ..అత్యంత చిన్నవయసులోనే టెస్టుల్లో వెయ్యి రన్స్ కొట్టిన యశస్వీ.. మాజీ ఆటగాడు దిలీప్ వెంగ్‌సర్కార్ రికార్డు బ్రేక్ చేశాడు. సచిన్ 19 ఏండ్ల 217 రోజుల్లో వెయ్యి పరుగులు చేసి టాప్‌లో ఉన్నాడు. యశస్వీ 22 ఏండ్ల 70 రోజుల్లో వెయ్యి రన్స్ చేసిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు.భారత దిగ్గజం కపిల్ దేవ్ 21 ఏండ్ల 27 రోజుల్లో ఈ ఫీట్ సాధించాడు. అంతేకాదు బ్యాటింగ్ యావరేజ్‌లోనూ యశస్వీ రికార్డులు బ్రేక్ చేశాడు. వినోద్ కాంబ్లీ 83.33



సగటుతో టాప్‌లో నిలవగా.. యశస్వీ 71.43 సగటుతో మూడో స్థానం దక్కించుకున్నాడు.

# క్యాచ్‌లు.. పరుగులు.. రికార్డులు.. హిట్‌మ్యానా మజాకా..!

ధర్మశాల వేదికగా గురువారం నుంచి మొదలైన ఐదో టెస్టులో భారత సారథి రోహిత్ శర్మ రికార్డుల మోత మోగిస్తున్నాడు. తొలి రోజు ఆటలోనే అటు ఫీల్డర్‌గానే గాక బ్యాటర్‌గా, సారథిగా కొత్త రికార్డులను నమోదుచేశాడు. ఐదో టెస్టులో మార్క్ వుడ్ క్యాచ్ పట్టడంతో టెస్టులలో హిట్‌మ్యాన్.. 60 క్యాచ్‌లను పూర్తిచేసుకున్నాడు. తద్వారా మూడు ఫార్మాట్లలో 60, అంతకంటే ఎక్కువ క్యాచ్‌లు పట్టిన తొలి ఆటగాడిగా నిలిచాడు. అంతేగాక తొలి ఇన్నింగ్స్‌లో భాగంగా బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో అతడు మూడు ఫార్మాట్లలో వెయ్యి పరుగులు చేసిన మూడో భారత సారథిగా నిలిచాడు.60 ప్లస్ క్యాచ్‌లు..రోహిత్ టెస్టులలో 60 క్యాచ్‌లు పట్టగా వన్డేలలో 93 క్యాచ్‌లు అందుకున్నాడు. టీ20లలో హిట్‌మ్యాన్ 60 క్యాచ్‌లు పట్టాడు. ప్రస్తుత భారత జట్టులో విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వంటి వరల్డ్ నెంబర్ వన్ ఫీల్డర్లుగా ఉన్నా వీళ్లెవరికీ సాధ్యం కాని రికార్డును హిట్‌మ్యాన్ ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో ఈ రికార్డు అందుకున్న తొలి క్రికెటర్ రోహిత్ శర్మ నే కావడం గమనార్హం.మూడు ఫార్మాట్లలో వెయ్యి పరుగులు..భారత్ తరఫున మూడు ఫార్మాట్లలో వెయ్యి పరుగులు చేసిన మూడో సారథి రోహిత్ శర్మ. గతంలో ఈ రికార్డు ధోని, కోహ్లీ పేరిట ఉంది. సారథిగా ధోని టెస్టులలో 3,454 పరుగులు చేయగా వన్డేలలో 6,641 రన్స్ చేశాడు. టీ20లలో 1,112 రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ.. టెస్టులలో 5,864 రన్స్ చేయగా వన్డేలలో 5,449.. టీ20లలో 1,570 పరుగులు సాధించాడు. రోహిత్ శర్మ టెస్టులలో 1,010, వన్డేలలో 2,047 రన్స్ చేయగా టీ20లలో 1,648 రన్స్ రాబట్టాడు.



# ధర్మశాలలో కుల్దీప్ కమాల్..

## రెండో బెస్ట్ బౌలర్‌గా రికార్డు

భారత జట్టులో కీలక బౌలర్‌గా ఎదుగుతున్న కుల్దీప్ యాదవ్ మరో మైలురాయిని చేరుకున్నాడు. ధర్మశాలలో జరుగుతున్న ఐదో టెస్టులో ఈ మణికట్టు మాంత్రికుడు ఇంగ్లండ్ టాపార్డర్‌ను కకావికలం చేస్తూ ఐదు వికెట్లు పడగొట్టాడు. తద్వారా ఈ చైనామన్ బౌలర్ పలు రికార్డులు బద్ధలు కొట్టాడు. లెగ్‌బ్రేక్, గూగ్లీలతో ఇంగ్లండ్ నడ్డివిరిచిన కుల్దీప్ సుదీర్ఘ ఫార్మాట్‌లో 50 వికెట్ల క్లబ్‌లో చేరాడు.టెస్టుల్లో ఈ ఫీట్ సాధించిన మూడో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా కుల్దీప్ రికార్డు సృష్టించాడు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ పాల్ ఆడమ్స్ ఇంగ్లండ్ స్పిన్నర్ జానీ వార్డే ఈ జాబితాలో కుల్దీప్ కంటే ముందున్నారు. ఆడమ్స్ 134 వికెట్లు తీయగా.. జానీ 102 వికెట్లు పడగొట్టాడు.తన సంచలన బౌలింగ్ ప్రదర్శనతో కుల్దీప్భారత ఆఫ్ స్పిన్నర్ అక్షర్ పటేల్ రికార్డు బద్ధలు కొట్టాడు. అక్షర్ 2,205 బంతుల్లో 50 వికెట్లు తీయగా..
కుల్దీప్ 1,871 బంతుల్లోనే ఈ ఘనత సొంతం చేసుకున్నాడు.రెండో బెస్ట్ బౌలర్‌దర్మశాలలో 72 పరుగులకే ఐదు వికెట్లు తీసిన కుల్దీప్ మరో ఘనత సాధించాడు. టెస్టుల్లో అత్యుత్తమ స్ట్రయిక్ రేటుతో 50 వికెట్లు పడగొట్టిన రెండో బౌలర్ రికార్డు నెలకొల్పాడు. కుల్దీప్ 36.8 స్ట్రయిక్ రేటుతో 50 వికెట్లు తీశాడు. ఇంగ్లండ్ బౌరల్ జార్జ్ లోహ్‌మన్ 34.1 స్ట్రయిక్ రేటుతో టాప్‌లో కొనసాగుతున్నాడు. అసీస్ పేసర్ జాన్ ఫెర్రీస్ 37.7 స్ట్రయిక్ రేటుతో మూడో స్థానంలో, న్యూజిలాండ్ దిగ్గజం షేన్ బాండ్ 38.8 స్ట్రయిక్‌రేటుతో నాలుగో స్థానంలో నిలిచారు.




# పంత్ తొందరెందుకు.. ఆలస్యమైనా పర్లేదులే..!

భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ పునరాగమనం కోసం అభిమానులు ఆతృతగా ఉన్నారు. అందుకు తగ్గట్టే పంత్ ఐపీఎల్ 17వ సీజన్(%ఖూా% 2024)తో రీ-ఎంట్రీ ఇచ్చేందుకు ఓ రేంజ్‌లో చెమటోడ్చుతున్నాడు. ఈమధ్యే మోకాలి సర్జరీ నుంచి కోలుకున్న ఈ డాషింగ్ బ్యాటర్ ఫామ్ కోసం నెట్స్‌లో గట్టిగానే ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే.. పంత్ తొందరపడొద్దని, కొంచెం ఆలస్యమైనా పూర్తిగా ఫిట్‌గా మారాకే పునరాగమనం చేయాలని మాజీలు అభి ప్రాయపడుతున్నారు.భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప సైతం ఇదే అంటున్నాడు. 'ఏడాదిన్నరకు పైగా ఆటకు దూరం కావడం ఏ ఆటగాడికైనా కష్టమే. పంత్ ఎంత త్వరగా కోలుకున్నాడనేది అతడి ఫిట్‌నెస్‌పై ఆధారపడింది. చాలా రోజులకు పంత్ నెట్స్‌లో కనపడడం చాలా బాగుంది. అతడు బంతిని బలంగా బాదుతున్నాడు. వికెట్ కీపింగ్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే.. పంత్ తన పునరాగమనం కోసం తొందరపడొద్దు' అని ఊతప్ప తెలిపాడు.పునరామనం తొందరలో పడి పంత్ మళ్లీ గాయపడే చాన్స్ ఉందని రాబిన్ ఊతప్ప ఆందోళన వ్యక్తం చేశాడు. అందుకని పంత్ కొంత సమయం తీసుకుని రీ ఎంట్రీ ఇస్తే బాగుంటుందని అతడు అన్నాడు. అంతేకాదు పంత్ ఎప్పుడు జట్టులోకి వచ్చినా దంచికొట్టుడు ఖాయమని ఊతప్ప తెలిపాడు.ఐపీఎల్ 17వ సీజన్ మార్చి 22న ప్రారంభం కానుంది.





# ఇంగ్లండ్‌ను కుప్పకూల్చిన కుల్దీప్..

## నాలుగు వికెట్లతో మెరిసిన అశ్విన్



ధర్మశాల టెస్టులో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ రవిచంద్రన్ అశ్విన్ తిప్పేశారు. టర్నింగ్ పిచ్ మీద భారత స్పిన్ త్రయం ధాటికి పర్యాటక జట్టు బ్యాటర్లు చేతులెత్తేశారు. దాంతో, ఇంగ్లండ్ జట్టు 218 పరుగులకే ఆలౌటయ్యింది. ఓపెనర్ జాక్ క్రాలే(79 ) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కీరీర్‌లో వందో టెస్టు ఆడుతున్న అశ్విన్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. దాంతో స్టోక్స్ సేన భారీ స్కోర్ చేయలేకపోయింది.తొలి సెషన్ నుంచే ధర్మశాల పిచ్ స్పిన్‌కు అనుకూలించింది. దాంతో, కుల్దీప్ తన లెగ్‌బ్రేక్, గూగ్లీలతో ఇంగ్లండ్ బ్యాటర్లను వణికించాడు. శుభ్‌మన్ గిల్ సూపర్ క్యాచ్‌తో బెన్ డకెట్(27)ను వెనక్కి పంపిన కుల్దీప్..
ఆ తర్వాత జోరు పెంచాడు. తన వికెట్ల వేట ప్రారంభించిన కుల్దీప్.. ఆ తర్వాత ఉప్పల్ టెస్టు హీరో ఓలీ పోప్(11)ను ఔట్ చేశాడు.ఒకే ఓవర్లో రెండు వికెట్లులంచ్ తర్వాత భీకర ఫామ్‌లో ఉన్న క్రాలే(79)ను కుల్దీప్ సూపర్ డెలి వరీతో బౌల్డ్ చేశాడు. భారీ షాట్లతో కౌంటర్ అటాక్ చేస్తున్న డేంజరస్ జానీ బెయిర్‌స్టో(29), బెన్ స్టోక్స్(0)లను ఔట్ చేసి 5 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. రాంచీ టెస్టు హీరో జో రూట్(26)ను జడేజా వెనక్కి పంపాడు.

# కుల్దీప్, అశ్విన్ స్పిన్ మాయ..

## ఆలౌట్ ప్రమాదంలో ఇంగ్లండ్




ధర్మశాల టెస్టులో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ విజృంభిస్తున్నాడు. స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై ఇంగ్లండ్ టాపార్డర్‌ను కూల్చని కుల్దీప్.. మిడిలార్డర్ పని పట్టాడు. దాంతో, స్టోక్స్ సేన ఆలౌట్ ప్రమాదంలో పడింది. లంచ్ తర్వాత కూడా తిప్పేసిన కుల్దీప్.. డేంజరస్ జానీ బెయిర్‌స్టో(29), బెన్ స్టోక్స్(0)లను ఔట్ చేశాడు.దాంతో, కుల్దీప్ ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. జో రూట్(26)ను జడేజా వెనక్కి పంపాడు. ఆ తర్వాత వచ్చిన టామ్ హర్లే(6), మార్క్ వుడ్(0)లను ఒకే ఓవర్లో అశ్విన్ పెవిలియన్ పంపాడు. ప్రస్తుతం బెన్ ఫోక్స్(8), షోయబ్ బషీర్(5) లు ఆడుతున్నారు. టీ సమయానికి ఇంగ్లండ్ స్కోర్.. 194/8.టర్నింగ్ పిచ్‌పై ఇంగ్లండ్ తడబడుతోంది. లంచ్‌కు ముందే రెండు వికెట్లు తీసిన చైనామన్ బౌలర్ కుల్దీప్ రెండో సెషన్‌లో ఓపెనర్ జాక్ క్రాలే(79 ) ఔట్ చేశాడు. కుల్దీప్ ఓవర్లో ఫ్రంట్ ఫుట్‌లో భారీ షాట్ ఆడాలనుకున్న క్రాలే బంతిని మిస్ అయి బౌల్డ్ అయ్యాడు. దాంతో, అసలేం జరిగింది అనుకుంటూ ఓ క్షణం క్రాలే బిత్తరపోయాడు. కుల్దీప్ విజృంభణతో ఇంగ్లండ్ 143 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది.

# కుల్దీప్ కమాల్.. బిత్తరపోయిన ఇంగ్లండ్ ఓపెనర్. ఇంగ్లండ్ స్కోర్..?



భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మరోసారి ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టాడు. లంచ్‌కు ముందే రెండు వికెట్లతో స్టోక్స్ సేన నడ్డి విరిచిన ఈ చైనమాన్ బౌలర్ రెండో సెషన్‌లో ఓపెనర్ జాక్ క్రాలే(79) ఔట్ చేశాడు. కుల్దీప్ ఓవర్లో ఫ్రంట్ ఫుట్‌లో భారీ షాట్ ఆడాలనుకున్న క్రాలే బంతిని మిస్ అయి బౌల్డ్ అయ్యాడు. దాంతో, అసలేం జరిగింది అనుకుంటూ ఓ క్షణం క్రాలే బిత్తరపోయాడు. అలా.. భారత్‌పై నాలుగో హాఫ్ సెంచరీతో ఆసీస్ దిగ్గజం మాథ్యూ హేడెన్ రికార్డు సమం చేసిన క్రాలే నిరాశగా పెవిలియన్ చేరాడు.కుల్దీప్ విజృంభణతో ఇంగ్లండ్ 143 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది. అనంతరం వందో టెస్టు ఆడుతున్న జానీ బెయిర్‌స్టో(8), జో రూట్(19) పరుగులతో ఆడుతున్నారు. కష్టాల్లో పడిన జట్టును వీళ్లిద్దరూ కీలక భాగస్వామ్యంతో ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. 40 ఓవర్లకు ఇంగ్లండ్ స్కోర్.. 147/3.జాక్ క్రాలే(79)గిల్ స్టన్నింగ్ క్యాచ్.. ఇంగ్లండ్‌కు బెన్ డకెట్(27), జాక్ క్రాలే(61 నాటౌట్)లు శుభారంభమిచ్చారు. ఆడపాదడపా బౌండరీలతో స్కోర్ బోర్డును 50 దాటించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని విడదీసేందుకు రోహిత్ స్పిన్నర్లను రంగంలోకి దింపాడు. ఊహించినట్టుగానే కుల్దీప్ తన తొలి ఓవర్లోనే డకెట్‌ను వెనక్కి పంపాడు. గాల్లోకి లేచిన ఆ బంతిని శుభ్‌మన్ గిల్ పరుగెత్తుతూ వెళ్లి డైవ్ చేస్తూ అద్భుతంగా అందుకున్నాడు.ఆ కాసేపటికే కుల్దీప్ ఉప్పల్ టెస్టు హీరో ఓలీ పోప్(11)ను ఔట్ చేశాడు. పోప్ ఫ్రంట్ ఫుట్ వచ్చి డిఫెన్స్ ఆడాలనుకోగా.. బంతి మిస్ అయింది. ధ్రువ్ జురెల్ రెప్పపాటులో స్టంపింగ్ చేయడంతో, 36 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 2 వికెట్ల నష్టానికి 100 పరుగులతో ఇంగ్లండ్ లంచ్‌కు వెళ్లింది.

# ఖతర్నాక్ క్రాలే.. నాలుగో ఫిఫ్టీతో చరిత్రకెక్కిన ఓపెనర్






భారత పర్యటనలో ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలే దంచికొడుతున్నాడు. సహచరులంతా విఫలమవుతున్నా 'బజ్ బాల్' ఆటతో పరుగుల వరద పారిస్తున్నాడు. చివరిదైన ధర్మశాల టెస్టులోనూ ఈ డాషింగ్ ఓపెనర్ హాఫ్ సెంచరీతో కదం తొక్కాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో బౌండరీతో ఫిఫ్టీ సాధించాడు. ధనాధన్ ఇన్ని ంగ్స్ ఆడిన క్రాలే కేవలం 64 బంతుల్లోనే 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అర్ధ శతకం బాదేశాడు.దాంతో, భారత్‌పై ఒకే టెస్టు సిరీస్‌లో నాలుగు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. తద్వారా క్రాలే.. ఆస్ట్రేలియా విధ్వంసక ఓపెనర్ మాథ్యూ హేడెన్ రికార్డు సమం చేశాడు. 2001లో హేడేన్ టీమిండియాపై నాలుగు ఫిఫ్టీలు కొట్టాడు. ఆ తర్వాత ఎన్నో జట్లు భారత పర్యటనకు వచ్చినా.. ఏ ఆటగాడు ఆ ఫీట్ సాధి ంచలేకపోయాడు. 2001 తర్వాత భారత జట్టుపై నాలుగు హాఫ్ సెంచరీలు బాదిన ఒకే ఒక్కడిగా క్రాలే 2 రికార్డు పుటల్లోకి ఎక్కాడు.
యాషెస్ సిరీ స్‌లో..స్వదేశంలో నిరుడు ఆస్ట్రేలియాతో జరి గిన యాషెస్ సిరీస్ ఆస్ట్రేలియా బౌలర్ల భరతం పట్టిన క్రాలే.. టీమిండియాపై చెలరేగాడు. స్టార్ పేసర్ బుమ్రా, సిరాజ్, మేటి స్పిన్నర్లు అశ్విన్, జడేజాలను సమర్థంగా ఎదుర్కొన్నాడు.ఉప్పల్ టెస్టులో విఫలమైన క్రాలే.. వైజాగ్ టెస్టు రెండు ఇన్ని ంగ్స్(76, 73)ల్లో ఫిఫ్టీ కొట్టాడు. రాంచీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోమూడో హాఫ్ సెంచరీ( 60 పరుగులు) సాధించాడు.

# మంచు విష్ణు 'కన్నప్ప'

## ఫస్ట్ లుక్ అప్‌డేట్ వచ్చేసింది







టాలీవుడ్ హీరో మంచు విష్ణు హీరోగా రూపొందుతోన్న తాజా సినిమా 'కన్నప్ప' . దూర్జటి విరచిత 'శ్రీకాళహస్తీశ్వర మహత్యం' కావ్యం ఆధారంగా మంచు విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ న్యూజిలాండ్‌లో జరుగుతుంది. ఇక అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది.

ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే మోషన్ పోస్టర్ విడుదల చేసిన విషయం తెలిసిందే.తాజాగా మూవీ నుంచి మేకర్స్ 'కన్నప్ప' ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మహాశివరాత్రి కానుకగా.. మార్చి 08 మధ్యాహ్నం 2.55 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రంలో అగ్ర హీరో ప్రభాస్ శివుడి పాత్రలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు అధికారికంగా వెల్లడించారు. కన్నప్ప మొదట నాస్తికుడు అన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత శివుడికి భక్తుడిగా మారతాడు. ఇక అతడు శివుడి భక్తుడిగా ఎలా మారాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# ప్రేమలు నుంచి 'తెలంగాణ బొమ్మలు'

# ఫుల్ సాంగ్ రిలీజ్



మలయాళంలో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అయిన తాజా చిత్రం 'ప్రేమలు' ఫిబ్రవరి 09న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతుంది. ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. మలయాళంలో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ సినిమాను తెలుగులో మార్చి 08న విడుదల చేస్తున్నారు.ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ తెలంగాణ బొమ్మలు సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఇక ఈ సాంగ్ చూస్తే.. మొత్తం హైదరాబాద్‌ని ఒక సాంగ్‌లో కవర్ చేశారని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఈ పాటలో వచ్చిన చార్మినార్, గోల్కొండ కోట, ట్యాంక్‌బండ్, తెలంగాణ సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి సీన్స్ అయితే సాంగ్‌కు హైలెట్‌గా నిలిచాయి. ఇక ఈ సాంగ్ చూసిన ఓ నెటిజన్లు మా అందమైన హైదరాబాద్‌ను ఎంతో ఆందంగా చూపించినందుకు ధన్యవాదాలు ప్రేమతో మీ తెలంగాణ పోరగాళ్లు అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ పాటకు సుహైల్ కోయా లిరిక్స్ అందించగా.. కె జి మార్కోస్, విష్ణు విజయ్ పాడారు. విష్ణు విజయ్ సంగీతం అందించాడు.

# ఆ వ్యాధితో బాధపడుతున్న సుహాస్..

### ఇంట్రెస్టింగ్‌గా 'ప్రసన్నవదనం' టీజర్




టాలీవుడ్ నటుడు సుహాస్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే అంబాజీపేట మ్యారేజీ బ్యాండు సినిమాతో హిట్ కొట్టిన ఈ హీరో మరో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ముందుకువస్తున్నాడు. సుహాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ప్రసన్నవదనం'. ఈ సినిమాకు అర్జున్ వైకే దర్శకత్వం వహిస్తుండగా.. పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. లిటిల్ థాట్స్ సినిమాస్, అర్హ మీడియా బ్యానర్‌పై మణికంఠ ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా

ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఇక ఈ టీజర్ గమనిస్తే.. సుహాస్ ఈ సినిమాలో ఫేస్ బ్లైండ్‌నెస్ అనే వ్యాధితో బాధపడుతుంటాడు. ఈ వ్యాధి వచ్చిన వారు ఒక వ్యక్తికి సంబంధించి మొహం తప్ప అన్ని గుర్తుపడతారు.

## మళ్లీ పోరుకు తండ్రీకొడుకులు సై ..

### రానా నాయుడు సీజన్ 2 షూట్ మొదలయ్యేదెప్పుడంటే..?



టాలీవుడ్ లీడింగ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రానా నాయుడు అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలవగా.. మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంక టేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యం తరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది.అబ్బాయి, బాబాయి మరోసారి రానా నాయుడు సీజన్ 2తో అలరించేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 గ్లింప్స్ వీడియోను విడుదల చేసింది. బాధపడకండి, మీ సమస్యలన్నీ సరి చేసేందుకు నాయుడులు తిరిగొస్తున్నారు. రానా నాయుడు సీజన్ 2 త్వరలో రాబోతోంది.. అంటూ రిలీజ్ చేసిన సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. తాజాగా సీజన్ 2 ఎప్పుడు మొదలవుతుందో తెలియజేసే అప్‌డేట్ తెరపైకి వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మార్చి 25న షూటింగ్ షురూ కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా త్వరలోనే ఉండ బోతుందట.సుపర్న్ వర్మ, కరణ్ అన్షుమన్ డైరెక్ట్ చేసిన రానా నాయుడులో సుచిత్ర పిళ్లై, గౌరవ్ చోప్రా, సుర్వీన్ చావ్లా, ప్రియా బెనర్జీ, ఆదిత్యా మీనన్, అభిషేక్ బెనర్జీ, సుశాంత్ సింగ్, మిలింద్ పాఠక్, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు.

# వినోదరంగంలో నూతన అధ్యాయం.

## గవర్నమెంట్ ఓటీటీ ప్లాట్‌ఫాం వచ్చేసింది




వినోదరంగంలో ప్రైవేట్ సంస్థలదే టాప్ పొజిషన్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా రకాల డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా కంటెంట్ ఆధారంగా పలు ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్నాయి. కాగా తొలిసారి మార్కెట్‌లోకి ప్రభుత్వ ఓటీటీ ప్లాట్‌ఫాం ఎంట్రీ ఇచ్చింది. భారత తొలి ఓటీటీ ప్లాట్‌ఫాం కేరళ ప్రభుత్వం లాంచ్ చేసింది. కైరాలీ థియేటర్‌లో జరిగిన ఈవెంట్‌లో యాప్‌ను కేరళ సీఎం పినరయ్ విజయన్ లాంఛ్ చేశారు.మలయాళం సినిమా ఇండస్ట్రీని ప్రమోట్ చేయడంలో భాగంగా కేరళ స్టేట్ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ యాప్‌ను రూపొందించింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చరల్ అఫైర్స్ ఈ యాప్‌ను నిర్వహించనుంది. ప్రస్తుతం సీస్పేస్‌లో 42 సినిమాలు, 35 ఫీచర్ ఫిలిమ్స్, 6 డాక్యుమెంటరీలు, 1 షార్ట్ ఫిలిం అందుబాటులో ఉన్నాయి. ముగ్గురు నిపుణులతో కూడిన ప్యానెల్ పరిశీలన అనంతరం ఈ సినిమాలను ఎంపిక చేసినట్టు సమాచారం.

పే పర్ వ్యూ మోడల్ పద్దతిలో స్ట్రీమింగ్ కానుంది. సినిమాకు రూ.75 చెల్లించాల్సి ఉంటుంది. ఇంకేంటి మరి డిఫరెంట్ కంటెంట్‌ను ఇష్టపడే మూవీ లవర్స్ ఓ సారి యాప్ ఇన్‌స్టాల్ చేసుకొని చూసేయండి. సీస్పేస్ యాప్‌ను ఆండ్రాయి, ఐవోఎస్ డివైస్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరి ప్రైవేట్ యాప్‌లకు ధీటుగా ఏ స్థాయిలో ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తునేది చూడాలి.

# ఆ సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షోకి వెళుతున్న రాజమౌళి.?






టాలీవుడ్ దర్శక దిగ్గజం రాజమౌళికి సినిమాలంటే పిచ్చి అన్న విషయం తెలిసిందే. శుక్రవారం ఏ సినిమా విడుదలైన టాక్ బాగుంటే థియేటర్‌కు చెక్కేస్తాడు. ఇక రాజమౌళి చాలావరకు ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లోనే సినిమా చూడటానికి వెళతారు. అయితే తాజా సమాచారం ప్రకారం రాజమౌళి మలయాళంలో బ్లాక్ బస్టర్ అయిన ప్రేమలు సినిమా చూడటానికి వెళుతున్నట్లు టాక్.మలయాళం నుంచి వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'ప్రేమలు'. గిరీష్ ఎడి దర్శకత్వం వహించిన ఈ సినిమా హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి ఈ సంవత్సరం మాలీవుడ్‌లో విడుదలైన బ్లాక్‌బస్టర్‌లలో ఒకటిగా నిలిచింది. ఇదే సినిమాను తెలుగులో రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయ విడుదల చేస్తున్నారు. మార్చి 08న తెలుగు వెర్షన్ విడుదల కానుంది. ఇక సినిమాకు టాక్ మంచిగా రావడం.. మరోవైపు కొడుకు రిలీజ్ చేస్తున్న సినిమా కావడంతో మూవీపై బజ్ ఏర్పడటానికి రాజమౌళి ఈ సినిమా చూడనున్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో రేపు ఉదయం 11:45 గంటలకు రాజమౌళి ఈ సినిమాను చుడనున్నట్లు సమాచారం. రాజమౌళితో పాటు పలువురు ప్రముఖులు కూడా

ఈ స్క్రీనింగ్‌లో పాల్గొననున్నారు.ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com